


ఆదివారం 7 జూన్ 2026 పేజీలు : 16



## బాధితులకు న్యాయం..

# నేరస్తులకు శిక్షే లక్ష్యం

బాధితులకు సత్వర న్యాయం అందిస్తూ, నేరస్తులకు తప్పనిసరిగా శిక్ష పడేలా కృషి చేయడం ద్వారా పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం మరింత పెంపొందిం చాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. సీపీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కోర్టు డ్యూటీ, కోర్టు లైజనింగ్ పోలీస్ అధికారుల తో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలపై జరిగే నేరాలు, ఆస్తి సంబంధిత నేరాలు, శారీరక దాడులు తదితర కేసుల్లో నిందితుల కు శిక్షలు పడేలా పకడ్బందీగా దర్యాప్తు నిర్వహించి, బలమైన సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించాలని సూచించారు.

# రామగుండం కమిషనరేట్‌లో డ్రగ్ కంట్రోల్ ప్రత్యేక బృందాల ఏర్పాటు



యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, సరఫరా, నిల్వ, విక్రయం, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రత్యేక కార్యాచరణను ప్రారంభించింది. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలో సర్కిల్ స్థాయిలో డ్రగ్ కంట్రోల్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. ఇప్పటికే కమిషనరేట్‌లో ఒక ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో రెండు యాంటీ నార్కోటిక్ బృందాలు పనిచేస్తున్నాయని, వాటికి అదనంగా సర్కిల్ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం ద్వారా మత్తు పదార్థాల నిర్మూలన చర్యలను మరింత వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ బృందాలు గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా మూలాలను గుర్తించడంతో పాటు వాటి సరఫరా వ్యవస్థను ఛేదించేందుకు ప్రత్యేకంగా పనిచేస్తాయన్నారు.

## సింగరేణిలో ఇప్పుడు ఉన్నది 26.51 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు మాత్రమే

**2014 నుంచి 2024 మధ్య సగటున 50 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు గతంతో పోల్చితే ఇదే అతి తక్కువ బొగ్గు స్టాక్ సింగరేణి యాజమాన్యం వివరణ**




**చేయబోయే పనిపై సంపూర్ణ అవగాహన కోసమే సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధన కాంట్రాక్టులు మధ్యలో ఆపేసిన ఉదంతాల వల్లే ఈ నిబంధన అమలు మెడికల్ బోర్డుపై బాధితులు,**

## జిల్లాలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ

# సంస్థ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలి

నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యం

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



# ఖానాపూర్ మున్సిపాలిటీలో జెసిబి ని స్వయంగా నడిపి ప్రారంభించిన ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్





**ఖానాపూర్ జూన్ 6( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ మున్సిపాలిటీలో మరింత పారిశుభ్రత పాటించేందుకు కొత్త జెసిపి వాహనాన్ని ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎడమ బొజ్జు పటేల్ స్వయంగా వాహనాన్ని నడిపి ప్రారంభించారు ఇప్పటికే పారిశుద్ధ వాహనాలు పదికి పైగా ఉండగా పట్టణంలోని వాడల్లో పేరుకుపోయిన పారిశుద్ధాన్ని పాటుపడ్డ గోడలతో పాటు చెత్తను శుభ్రం చేసేందుకు ఇక ప్రోక్లైన్నేవల్ని కూడా వినియోగంలోకి తీసుకొస్తున్నామని పటేల్ అన్నారు ఖానాపూర్ మున్సిపల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రానున్న రోజుల్లో సర్వ సుందరంగా మున్సిపాలి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక వైస్ చైర్మన్ మొహమ్మద్ సోయా హుస్సేన్ కౌన్సిలర్లు రాజుర సత్యం నిమ్మల రమేష్ మేష పోసాని గుమ్ముల ఆనంద్ కుమార్ కమిషనర్ సుందర్ సింగ్ తాసిల్దార్ సుజాత రెడ్డి తో పాటు ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు జంగిలి శంకర్ గౌర్రె గంగాధర్ జన్నారం శంకర్ కాదర్ల గంగా నరసయ్య తుమ్ చరణ్ అమానుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మున్సిపల్ 2, 6, 10, వార్డుల్లోఇందిరమ్మ చీరలు పంపిణీ





### ఖానాపూర్ ని ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదాం వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి



**ఖానాపూర్ జూన్ 6 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ మున్సిపాలిటీ లోని 2వార్డు శివాజీ నగర్ మహాలక్ష్మి ఆలయ ప్రాంగణంలో 6వార్డు స్థానిక పాత బస్టాండ్ స్కూల్లో తో పాటు పదవ వార్డులో సైతం శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖానాపూర్ మున్సిపాలిటీ నీ ప్లాస్టిక్ రహితంగా మార్చడంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైంది రోజు వారి సరుకులకు వెళ్ళే మహిళలు ప్లాస్టిక్ కవర్స్ లో కాకుండా ఇంటి నుండే జుట్ బ్యాగ్స్ తీసుకెళ్తే ఇది సాధ్యం అన్నారు.మహిళా సంఘాల ద్వారా జుట్ బ్యాగ్స్ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు మహిళా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మీ ఇంటికి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని రేవంత్ అన్న కానుకగా భావించాలని ఎమ్మెల్యే అన్నారు పట్టణ మున్సిపాలిటీకి 5 వందల ఇండ్లు మంజూరు చేస్తా ఖానాపూర్ మున్సిపాలిటీకి 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఇల్లు లేని వాళ్ళు ఎవరు అధైర్య పడొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా నిలుస్తుంది.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులది,అధికారులది అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ సోయా హుస్సేన్ రెండవవార్డ్ కౌన్సిలర్ రాజ గంగన్న మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఎమ్మార్వో సుజాత రెడ్డి,స్తానిక కౌన్సిలర్లు, రాజు రా సత్యం నిర్మల రమేష్ ఆత్మ కమిటీ చైర్మన్ తోటసత్యం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ పట్టణ అద్యక్షులు గౌర్రె గంగాధర్ దేవతి రాజేశ్వర్ శ్రీపాద శేషాద్రి పిస్పాటి వెంకటప్పయ్య బక్క శెట్టి కిషోర్ బక్క శెట్టి లక్ష్మణ్ కాంగ్రెస్ నాయకులు మహిళా లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు, లో గ్రామసభ నిర్వహించిన సర్పంచ్

సర్పంచ్ కల్లూరు, పెంటవార్ దశరత్:-



**కుంటాల జూన్06 ( ప్రజాజ్యోతి)** గ్రామంలో పారిశుధ్యం మౌలిక వసతులు కల్పించేడమే లక్ష్యమని కల్లూరు సర్పంచ్ పెంటవార్ దశరత్ అన్నారు, శనివారం రోజున కల్లూరు గ్రామంలో ఆయన అధ్యక్షతన గ్రామసభ నిర్వహించరు గ్రామభీవృద్ధికి తగు విషయలపై చర్చించారు వర్షకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ తగు జాగ్రత్తలు చేపడ్తామని, పేర్కొన్నారు అనంతరం గ్రామ పంచాయతి ఆవరణలో మొక్కలు నటారు, ఈ కారిక్రమంలో, ఎంపీఓ శోభన్, కార్యదర్శి మాలతీ, మాజీ సర్పంచ్ రమణ గౌడ్. పాలకవర్గ సభ్యులు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు

## కిశోర బాలికలు మంచి న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలి

డి ఆర్ డి ఓ విజయలక్ష్మి



**దిలావర్ పూర్ , జూన్ 6,( ప్రజాజ్యోతి ).** ఈరోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ లో భాగంగా నిర్మల్ జిల్లాలోని దిలావర్పూర్ మండల కేంద్రంలో గల పి హెచ్ సి నందు స్నేహ సంఘాల కిశోర బాలికలకు రక్తహీనతకు సంబంధించిన బ్లడ్ టెస్టులు చేయించడం జరిగింది. అదేవిధంగా యోగా కూడా చేయించడం జరిగింది. అవగాహన సదస్సు నిర్వహిస్తూ ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ కిశోర బాలికలకు స్నేహ సంఘాల యొక్క ప్రాముఖ్యతను మరియు ఎడ్యుకేషన్ ఏవిధంగా చేయాలి, న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలి,ఆకతాయిల వల్ల ఏ విధంగా రక్షణ పొందాలి, పెద్దలపట్ల వినయంగా ఎలా ఉండాలి,మనల్ని మనం ఎలా రక్షించుకోవాలి, పిల్లలు ఎలాంటి భయాలకు లోను కాకుండా ధైర్యంగా ముందుకెళ్తూ ఆత్మవిశ్వాసం పెంపొందించు కోవాలి మీ యొక్క ఆశయ సాధన సాధించుకోవాలని కన్న తల్లిదండ్రుల కు మంచి పేరు తేవాలని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని గవర్నమెంట్ పథకాలు ఏవిధంగా అందిపుచ్చుకోవాలని మహనీయుల చరిత్రలను చదవాలని మనం కూడా చరిత్ర నిర్మించాలని పేర్కొనడం జరిగింది. అదేవిధంగా మెడికల్ ఆఫీసర్ ప్రియాంక మాట్లాడుతూ హెల్త్కు సంబంధించిన ఆరోగ్య చిట్కాలు పాటించాలని యోగా చేయాలని మెడికల్ టెస్టులు చేయించుకోవాలని బయట ఫుడ్డు తినకూడదని వచ్చే వర్షాకాలంలో దోమలు ఈగలు రాకుండా చూసుకోవాలని మంచి ఆహారం తినాలని బ్లడ్ శాతం మంచిగా పెంచుకోవాలని పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి డాక్టర్ కొత్తపల్లి విజయలక్ష్మి పి హెచ్ సి డాక్టర్ ప్రియాంక మెడికల్ ఆఫీసర్ డిపిఎం బట్టు శోభారాణి ఏపీఎం అడ్డిగబోసు డాక్టర్ సంధ్యారాణి ఆయుష్ మెడికల్ ఆఫీసర్ సిహెచ్ఓ రాజేశ్వర్, దుర్గ భవాని పిహెచ్ఎన్ శార హ

## పెన్షనర్ల సంఘం ఆద్వర్యంలో మున్సిపల్ చేర్మెన్,వైస్ చేర్మెన్ లకు సన్మానం



**ఖానాపూర్ జూన్ 6( ప్రజా జ్యోతి)** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఖానాపూర్ యూనిట్ ఆద్వర్యంలో శనివారం స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ వైస్ చైర్మన్ శోహెబ్ అహ్మద్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం ఖానాపూర్ యూనిట్ అధ్యక్షుడు ఏ.అశోక్ రెడ్డి కార్యదర్శి సి.సుధాకర్, అసోసియేటెడ్ అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు, మహిళా కార్యదర్శి పి.సకినాబాయి, ఆర్గనైజింగ్ కార్యదర్శి సి.కిషన్ రావు,జిల్లా కౌన్సిలర్ బి.నర్సింగ్ రావు గోపాల్ కిషన్ సుదర్శన్ విద్యాసాగర్తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేర్మెన్ వైస్ చైర్మెన్లు మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. పెన్షనర్ల సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**నేరడిగొండ జూన్ 06 (ప్రజాజ్యోతి)** వర్షాకాలం నేపథ్యంలో ప్రజలంతా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని గుత్పాల సర్పంచ్ పెందూర్ లక్ష్మి బాయి భీంరావ్ కోరారు. శనివారం మండలంలోని గుత్పాల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు డిప్యూటీ తహసీల్దార్ విశ్వనాథ్ స్పెషల్ ఆఫీసర్గా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి బాయి మాట్లాడుతూ.. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీటి నిల్వల వల్ల దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం ఉప సర్పంచ్ లింగంపల్లి రమ సురేష్ మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు గ్రామస్తుల సహకారం ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్నివీర్ జవాన్ లకు ఘన సన్మానం

**నాళం శ్రీనివాస్ మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు**



**కుంటాల జూన్06 ( ప్రజాజ్యోతి)** కుంటాల మండలం లింబ(కె) గ్రామనికి ఆర్.ఆకాష్,గణేష్,రాజేష్, ఓంకార్, ఇటీవల విడుదలైన అగ్నివీర్ లో ఉద్యోగలు పొందగా వరిని శనివారం రోజు నాళం శ్రీనివాస్,ఘనంగా ,సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ఆర్మీ లో ఉద్యోగం సాధించటం తల్లిదండ్రులకు, కన్న ఊరికి గర్వకారణం అని అన్నారు. చిన్న వయస్సు నుండే దేశం కోసం సేవ చేయాలని ,కఠోర సాధన చేస్తూ, క్రమశిక్షణ తో శ్రమించి,ఉద్యోగం సాధించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో...సర్పంచ్ – గీతా – మహేందర్,ఆత్మ మాజీ చైర్మన్ సవ్వి అశోక్ రెడ్డి, మాజీ చేర్మెన్ జుట్టు లక్ష్మణ్,మాజీ ఎంపీటీసీ గిరీశ్, ఆనంద్ రావ్, దత్తు రామ్, కడ్గం జ్యోతి వార్డు మెంబర్,ఉప సర్పంచ్ రమణ,తాటి మహేందర్, రాజేశ్వర్,డిసిసి సెక్రటరీ హైమద్ పాషా,నిమ్మల మహేష్, నాలం రాజు తదితరులు ఉన్నారు.

## బస్టాండ్ ప్రాంగణంలో సులబ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజ

**ప్రయాణికులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**





**ఖానాపూర్ జూన్ 6 (ప్రజా జ్యోతి)**ఖానాపూర్ ఆర్టీసీ బస్ స్టేషన్ వద్ద మున్సిపాలిటీ ఆద్వర్యంలో ప్రజల సౌకర్యార్థం 16 లక్షలతో సులబ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ త్వరతిగతిన నాణ్యతతో నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అనంతరం బస్టాండ్ ప్రాంగణంలో నాయకులతో కలిసి ప్రయాణికులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బస్టాండ్ ప్రాంగణాల్లో వసతులు ఏర్పాటు చేస్తామనిఅన్నారు .పరిశుద్ధమైన త్రాగు నీరు వేసవి లో చల్లటివి ప్రయాణికులకు ఏర్పాటు చేయాలని డీఎం కి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ అంకం మౌనిక సొయా బ్ హుస్సేన్ ఐదవ వార్డ్ కౌన్సిలర్ మేష లక్ష్మి సతీష్ కౌన్సిలర్లు రాజురా సత్యం నిమ్మల రమేష్ , సత్యం ఖానాపూర్ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిలి శంకర్ గొర్రె గంగాధర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ తాసిల్దార్ సుజాత రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ మహేందర్ కాంగ్రెస్ నాయకులు నేత శ్యామ్ కడార్ల గగ నరసయ్య జన్నారం శంకర్ మేదర రాజేశ్వర్ జహీర్ అహ్మద్ అమనుల్లా ఖాన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో రికార్డు స్థాయిలో జొన్నల కొనుగోళ్లు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 6 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో యాసం గి 2025-26 సీజన్కు సంబం ధించిన జొన్నల కొనుగోలు ప్ర క్రియ విజయవంతంగా, పార దర్శకంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలి పారు. రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు రాష్ట్ర ప్ర భుత్వం ప్రత్యేక చర్యలు చేప ట్టగా, జిల్లా యంత్రాంగం సమన్వయంతో కొనుగోళ్లు సమర్థ వంతంగా నిర్వహిస్తున్నట్లు పే ర్కొన్నారు. ఈ సీజన్లో జిల్లా వ్యాప్తంగా సుమారు 1.12 ల క్షల ఎకరాల్లో జొన్నల సాగు జ రిగి, గతంలో ఎన్నడూ లేనివి ధంగా దాదాపు 16 లక్షల క్విం టాళ్ల దిగుబడి నమోదైనట్లు తెలిపారు. రైతుల స్వీయ విని యోగం మినహాయించి సు మారు 7 లక్షల క్వింటాళ్ల జొ న్నలు మార్కెట్కు వచ్చే అవ కాశం ఉందని వెల్లడించారు. గత యాసంగి సీజన్లో 13 కొనుగోలు కేంద్రాల ద్వారా 56 వేల మెట్రిక్ టన్నుల జొన్నలు సేకరించగా, ఈసారి రైతులకు మరింత చేరువగా సేవలు అందించేందుకు కొనుగోలు కేంద్రా ల సంఖ్యను 26కు పెంచినట్లు తెలిపారు. దీంతో రైతులు త మ సమీప కేంద్రాల్లోనే పంట ను విక్రయించే అవకాశం పొం దారని పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలోని 26 కొనుగోలు కేం ద్రాల ద్వారా 19,889 మంది రైతుల నుంచి సుమారు 5.87 లక్షల క్వింటాళ్ల జొన్నలను కొ నుగోలు చేసినట్లు కలెక్టర్ వెల్ల డించారు. కొనుగోలు ప్రక్రియ తుది దశలో ఉందని, మరో రెండు, మూడు రోజుల్లో పూర్త య్యే అవకాశం ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, విశ్రాంతి సౌకర్యాలు తది తర మౌలిక వసతులు కల్పించామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షి స్తున్నారని తెలిపారు. ప్రభు త్వం ప్రకటించిన మద్దతు ధర ను చెల్లించడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన నగదు రైతుల బ్యాంకు ఖాతాల్లో సకాలంలో జమయ్యేలా చర్యలు తీసు కుంటున్నట్లు పేర్కొన్నారు.

# జిల్లాలోనే పల్లి (బి) ఆదర్శ గ్రామంగా నిలవాలి





జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**తలమడుగు, జూన్ 6 (ప్రజా జ్యోతి)** జిల్లాలోనే పల్లి(బి) గ్రామం ఆదర్శ గ్రామంగా నిలవాలని, జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన – ప్రగతిప్రణాళిక లో భాగంగా తలమడుగు మండలం పల్లి(బి) గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల అభివృద్ధి, సంక్షేమ పథ కాలు అమలు వివరాలను గ్రామసభలో వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుంచి నేరుగా వినతులు స్వీ కరించి, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి త క్షణ పరిష్కారానికి క్షేత్రస్థాయి లోనే అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో నీటి సంరక్షణ, వ్యవసాయ ప్ర ణాళికలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టా లన్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున, రైతులు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు సాగుదిగు బడి పెంచే ట్రైకోడెర్మా వంటి పద్ధతులు పాటించాలని కోరారు. అలాగే, భూగర్భ జలాల పునరుద్ధరణకు ప్రతి బోర్ వె ల్‌తో పాటు ఒక రీఛార్జ్ స్ట్రక్చ ర్‌ను తప్పనిసరిగా నిర్మించు కోవాలని సూచించారు. పారి శుద్ధ్య నిర్వహణలో భాగంగా తడి, పొడి చెత్త సేకరణను పక్కాగా అమలు చేయాలని, హరితహారంలో భాగంగా ప్రతి ఇంటి పరిధిలోనూ, అటవీ ప్రాంతాలలోనూ పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని పిలుపు నిచ్చారు. గ్రామాల్లో మహిళా భద్రత, సురక్షిత ప్రయాణాల పై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదర్శవంతమైన గ్రామాలుగా నిలవాలంటే యువత మత్తు పదార్థాలు, గంజాయి, ప్రాణాంతక క్యాన్సర్లకు దారితీసే తంబాకు, జర్దా వంటి వ్యస నాలకు దూరంగా ఉండాలని, వాటికయ్యే ఖర్చును పౌష్టికా హారం, ఆరోగ్యం కోసం ఉప యోగించుకోవాలని హితవు పలికారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై బి. ఎల్. ఓ లు జూన్ 24 లోగా 100% ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని, జూన్ 25 నుండి ఎన్యూమ రే షన్ ఫారాలను పంపిణీ చేయాలని ఆదేశించారు. గ్రామ అభివృద్ధి పనులైన మిషన్ భగీరథ పైప్‌లైన్ విస్తరణ, సిసి రోడ్లు, వైకుంఠ ధామాలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి సంబంధించి న అంచనాలను పరిశీలించి త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, నవంబర్ చివరి నాటికి 'గ్రామ సంఘం భవనం' నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, 'మన ఊరు – మన బడి' కింద పెండింగ్ లో ఉన్న నిధులను త్వరలోనే విడుదల చేస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, గణితం, సై న్స్ సబ్జెక్టులలో నాణ్యమైన విద్యనందించాలని ఉపాధ్యా యులను ఆదేశించారు. వి ద్యుత్ సమస్యల పరిష్కా రంలో భాగంగా 'దాజుగా' స్కీమ్ కింద అర్హులైన ప్రతి ఎస్టీ కుటుంబానికి ఉచితంగా కరెంట్ మీటర్లు అందించాలని, గ్రామాల్లో వంగిపోయిన, తుప్పు పట్టిన విద్యుత్ స్తంభాలను, లూజ్ లైన్లను యుద్ధప్రాతి ప దికన సరిచేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా భూగర్భ జలాల పున రుద్ధరణకు ప్రతి బోర్ వెల్‌తో పాటు ఒక రీఛార్జ్ స్ట్రక్చర్‌ను తప్పనిసరిగా నిర్మించుకోవాలని గ్రామసభలో కలెక్టర్ సమ క్షంలో తీర్మానం చేశారు. ఈ గ్రామ సభ కార్యక్రమంలో త హసీల్దార్ రాజ్ మోహన్, ఎం పీడీవో శంకర్, సర్పంచ్ కట్కం సంజీవ్, పంచాయతీ కార్యదర్శి బాలాజీ, మండల విద్యా, వైద్య, వ్యవసాయ, విద్యుత్, గృహ నిర్మాణ, పంచాయతీ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, తదిత రులు పాల్గొన్నారు.

## రుతుపవనాల రాక నేపథ్యంలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 6 ,( ప్రజాజ్యోతి ).** మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాల్లో మిగిలి ఉన్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి వరి కొనుగోలు ప్రక్రియ, ఈ నెల 9న నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం, అలాగే నీట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని తెలిపారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీల ద్వారా మిల్లులు, గోదాములకు తరలిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఖాళీ అయ్యాయని, మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జూన్ 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా నుంచి లబ్ధిదారులను తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా ఇజ్జగిరి సంజయ్



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 6 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా ఇజ్జగిరి సంజయ్‌ని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నియ మించింది. ఆదిలాబాద్ ని యో జకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి,డి సిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ కలిసి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా, కౌన్సిలర్ల అనుమతి తో ఇజ్జగిరి సంజయ్ ని నియ మించారు. ఈ సందర్భంగా ఇజ్జగిరి సంజయ్ మాట్లాడు తూ పార్టీ అధిష్ఠానం తనపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్ప గించినందుకు పార్టీకి మున్సిపల్ కౌన్సిలర్లకు అదిలాబాద్ మున్సిపాలిటీకి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భం తనకు సహకరించిన డి సిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ కి, నియోజకవర్గం ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డికి, సుజాత కి సాజిత్ ఖాన్ కి ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కి సంజీవ రెడ్డి కి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ పేరుపేరునా ప్రత్యే క ధన్యవాదాలు తెలియజేశా రు. నూతనంగా ఎన్నికైన ము న్సిపల్ ఫ్లోర్ లీడర్ ని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ పలువురు కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు.

## టీజీబీకేఎస్ బాయిబాట కార్యక్రమంలో ఆర్జీ-2 7ఎల్ఈపీ గని సందర్శన



**మంచిర్యాల, 6, జూన్ (ప్రజాజ్యోతి):** టీజీబీకేఎస్ బాయిబాట కార్యక్రమంలో భాగంగా తెలంగాణా బొగ్గు గని కార్మిక సమాఖ్య (టీజీబీకేఎస్) వ్యవస్థాపక కన్వీనర్ కేంగర్ల మల్లయ్య ఆర్జీ–2 పరిధిలోని 7ఎల్ఈపీ గనిని సందర్శించి కార్మికులతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ కా లం నుంచి 7ఎల్ఈపీ గని కార్మికులు ఎల్లప్పుడూ ముందువరు సలో నిలిచి కార్మిక హక్కుల సాధన కోసం పోరాట స్ఫూర్తిని చాటారని పిలుపు నిచ్చారు . ప్రస్తుతం ఉన్న యువ కార్మికులు కూడా అదే ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాబోయే రోజుల్లో సింగరేణి పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చా రు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా మాట్లా డిన పలువురు నాయకులు, కార్మికులు పార్టీలకు అతీతంగా కేంగర్ల మల్లయ్య నాయకత్వాన్ని ప్రశంసించారు. పీఎంఈ మాస్టర్, స్పోర్ట్స్ మాస్టర్ పోస్టుల సాధనతో పాటు కార్మికులకు డ్రెస్ల మంజూరు వంటి అనేక సమస్యల పరిష్కారం కోసం ఆయన ఆధ్వర్యంలో జరిగిన పోరాటాలు ఫలితాలు ఇచ్చాయని గుర్తు చేశారు. కార్మికుల ఆశయాలతో ఏర్పాటైన టీజీబీకేఎస్ మరింత పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో టీజీబీకేఎస్ నాయకులు బోడ ఐలయ్య, సంటి సదానం దం తదితరులు పాల్గొన్నారు. కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఖానాపూర్ సిడిపిఓ నాగలక్ష్మి



ఖానాపూర్ జూన్ 6 (ప్రజా జ్యోతి)ఖానాపూర్ మండలానికి బదిలీ పై వచ్చిన ఐసిడిఎస్ సిడిపిఓ నాగలక్ష్మి శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ని మర్యాద పూర్వకంగా కలిశారు.అంగన్వాడీ సెంటర్స్లో సౌకర్యాలను నిత్యం పర్యవేక్షిస్తూ,వసతులను చూడాలన్నారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం నాణ్యతగా ఉండేలా చూడాలి. అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సిడిపిఓ నాగలక్ష్మి తో అన్నారు

## బీజేపీ పదేళ్ల పాలనలో మంచిర్యాలకు ఏం చేశారో చెప్పాలి

పెదపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



మంచిర్యాల, 6, జూన్ (ప్రజాజ్యోతి): కేంద్రంలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం, మంచిర్యాల జిల్లాకు ఏం చేసిందో ప్రజలకు వివరించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ డిమాండ్ చేశారు. మంచిర్యాల అభివృద్ధిపై బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ చేసిన వ్యాఖ్యలకు ఆయన ఘాటుగా స్పందించారు. ఎంపీ మాట్లాడుతూ, అభివృద్ధి గురించి మాట్లాడే ముందు బీజేపీ నాయకులు తమ పని తీరును ప్రజల ముందు ఉంచాలని అన్నారు. కేంద్రంలో పదేళ్ల పాటు అధికారంలో ఉండి ఈ ప్రాంతానికి ఒక్క పెద్ద ప్రాజెక్టు అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. అభివృద్ధి చేసే సామర్థ్యం లేకపోయినా, ఇతరులు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. తాను పార్లమెంట్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తూ ప్రాంతానికి నిధులు, అభివృద్ధి పనులు సాధించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. కార్పొరేట్ సంస్థలు నిర్వహించడం కాదు, ప్రజల సమస్యల పరిష్కారానికి కేంద్ర మంత్రులను, ఉన్నతాధికారులను కలిసి ఎప్పుడైనా ప్రయత్నించారా అని బీజేపీ నాయకులను ప్రశ్నించారు. తాను చేస్తున్న కృషి ఫలితంగానే పలు అభివృద్ధి పనులు పురోగతి సాధిస్తున్నాయని పేర్కొన్నారు. తన తాత కాకా వెంకటస్వామి, తండ్రి జి. వివేక్ వెంకటస్వామి చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తించి తనకు ఆశీర్వాదం అందించారని, అదే కొందరు బీజేపీ నాయకులకు అసహనంగా మారిందని విమర్శించారు. దమ్ముంటే ఒక ఎన్నిక గెలిచి చూపించాలని, జిల్లాకు ఒక పెద్ద ప్రాజెక్టు తీసుకొచ్చి చూపించిన తర్వాతే విమర్శలు చేయాలని సవాల్ విసిరారు. ప్రెస్‌మీట్లు, విమర్శలతో కాలక్షేపం చేయకుండా ప్రజలకు ఉపయోగపడే పనులపై దృష్టి సారించాలని సూచించారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని పేర్కొన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ప్రజల సంక్షేమం మరియు ప్రాంత అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. "సొల్లు కబుర్లు మానేసి అభివృద్ధిపై దృష్టి పెట్టాలి" అని ఆయన అన్నారు.

# జిల్లాలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలి

### నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యం

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 6 ,( ప్రజాజ్యోతి ).జిల్లాలో గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్ఎస్ఇటిఐ) ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఏర్పాటుకు సంబంధించి శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత యువతకు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించవచ్చని తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ బ్యాంక్ సహకారంతో జిల్లాలో ఆధునిక సదుపాయాలతో కూడిన ఆర్సెటీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ శిక్షణ సంస్థ ద్వారా సంప్రదాయ కోర్సులతో పాటు తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగు, మత్స్య సంపద అభివృద్ధి, పాడి పరిశ్రమ, కంప్యూటర్, ఇతర సాంకేతిక ఆధారిత కోర్సులు, చిన్న వ్యాపారాల నిర్వహణ, సేవారంగానికి సంబంధించిన నైపుణ్య శిక్షణలను అందించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ శిక్షణలు యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడమే కాకుండా గ్రామీణ ఆర్థిక




వ్యవస్థను బలోపేతం చేయడంలో దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రస్తుతం ఉట్నూర్, నిజామాబాద్ జిల్లాల్లోని ఆర్సెటీ శిక్షణ సంస్థల ద్వారా నిర్వహిస్తున్న కోర్సులు, శిక్షణా విధానాలు, లబ్ధిదారుల ఎంపిక, ఉపాధి కల్పన అవకాశాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకు న్నారు. ఆయా కేంద్రాల విధానాలను అధ్యయనం చేసి నిర్మల్ జిల్లాలో కూడా సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో ప్రతిపాదిత శిక్షణ సంస్థ కోసం అవసరమైన స్థలం, మౌలిక సదుపాయాలు, శిక్షణా కార్యక్రమాల రూపకల్పన, నిర్వహణ విధానాలపై సంబంధిత శాఖల అధికారులు పనిచేసి త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్, కార్మిక శాఖ అధికారి రాజలింగు, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగ జీవితంలో బదిలీ అనేది తప్పదు

### బదిలీ అయిన చోట కూడా ఇదే నిబద్ధతతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలి

### శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్





మంచిర్యాల, 6, జూన్ (ప్రజాజ్యోతి): ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజమని, ఎక్కడ విధులు నిర్వహించినా అదే నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తూ సంస్థకు మంచి పేరు తీసుకురావాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సూచించారు. శ్రీరాంపూర్ ఏరియా నుంచి బదిలీపై మందమర్రి ఏరియాకు వెళుతున్న డీజీఎం (ఈ అండ్ ఎం) రవీందర్‌కు శనివారం సాంత్రం ఘన వీడ్కోలు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ శాలువా కప్పి రవీందర్‌ను సన్మానించారు. శ్రీరాంపూర్ ఏరియాలో సుదీర్ఘకాలంగా సేవలందించిన రవీందర్ ప్రస్తుతం డీజీఎం (వర్క్‌షాప్)గా విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి విశేష కృషి చేశారని అధికారులు కొనియాడారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ, కొత్త బాధ్యతలు చేపట్టనున్న మందమర్రి ఏరియాలో కూడా ఇదే క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి సంస్థ అభ్యున్నతికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రమణరావు, ఐకేపీ ఓసీపీ పీఓ ఏ.వి.రెడ్డి, ఎస్ఆర్పీ ఓసీపీ పీఓ సీహెచ్. వెంకటేశ్వర్లు, డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్, డీజీఎం (ఫారెస్ట్) హరినారాయణ, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (సేఫ్టీ) విజయ్ కుమార్, ఐకేపీ ఓసీపీ ప్రాజెక్ట్ ఇంజనీర్ రామకృష్ణ, ఎస్ఆర్పీ ఓసీపీ ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, డీజీఎం (ఈ అండ్ ఎం) సాంబశివరావు, డీజీఎం (వర్క్‌షాప్) కృష్ణారెడ్డి, ఎస్ఆర్పీ సీహెచ్‌పీ ఇన్‌చార్జ్ చంద్రలింగం, పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎస్టేట్స్ మేనేజర్ వరలక్ష్మి, ఎన్విరాన్‌మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సుడా చైర్మన్ రేసులో ప్రముఖంగా వినిపిస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేరు

## పార్టీ విధేయత, పరిపాలనా అనుభవం, విద్యారంగ సేవలు, సామాజిక సేవలు కలిసొస్తాయా..!





**మంచిర్యాల, 6, జూన్ (ప్రజాజ్యోతి):**కరీంనగర్ శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) తదుపరి చైర్మన్ నియామకంపై కాంగ్రెస్ పార్టీలో చర్చలు వేగం పుంజుకున్న నేపథ్యంలో, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, కాంగ్రెస్ నాయకుడు వూట్కూరి నరేందర్ రెడ్డి పేరు బలమైన అభ్యర్థిగా రాజకీయ, సామాజిక వర్గాల్లో ప్రధానంగా వినిపిస్తోంది. ప్రస్తుత సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పదవీకాలం ముగియనున్న తరుణంలో కొత్త నియామకంపై ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులకు సముచిత గుర్తింపు, కీలక పదవులు కల్పిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పలుమార్లు ప్రకటించిన విషయం తెలిసిందే. పార్టీ అధికారంలోకి రావడానికి శ్రమించిన వారిని విస్మరించబోమని, వారి సేవలకు తగిన ప్రాధాన్యత ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పార్టీ పట్ల విధేయతతో వ్యవహరిస్తూ, కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేసిన నాయకుడిగా గుర్తింపు పొందిన వూట్కూరి నరేందర్ రెడ్డికి సుడా చైర్మన్ పదవి దక్కే అవకాశాలు బలంగా కనిపిస్తు న్నాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. 2018లో కాంగ్రెస్ పార్టీలో చేరిన నరేందర్ రెడ్డి అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వస్తున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయినప్పటికీ, పార్టీ కార్యక్రమాల్లో అదే ఉత్సాహంతో కొనసాగుతూ నాయకత్వం దృష్టిని ఆకర్షించారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ పార్టీని వీడకుండా కార్యకర్తలకు అండగా నిలవడం ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసు కొచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లతో పాటు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లతో నరేందర్ రెడ్డికి ఉన్న సత్సంబంధాలు కూడా ఆయనకు కలిసొస్తున్న అంశాలుగా రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు పలువురు జిల్లా నాయకులు కూడా ఆయన అభ్యర్థిత్వానికి అనుకూలంగా ఉన్నట్లు సమాచారం. అల్ఫోర్స్ విద్యా సంస్థలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో,అలాగే వివిధ రకాల సేవా కార్యక్రమాల్లో నరేందర్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. వందలాది మంది సిబ్బందితో కూడిన సంస్థలను సమర్థవంతంగా నిర్వహించిన పరిపాలనా అనుభవం ఆయనకు ఉందని, అదే అనుభవం సుడా వంటి కీలక సంస్థ నిర్వహణలో ఉపయోగపడుతుందని ఆయన అనుచరులు చెబుతున్నారు. అంతేకాకుండా విద్యారంగ సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ఆయన ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. వీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్, మంచిర్యాల జిల్లాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువయ్యారు. విద్యార్థులకు విద్యా సహాయం, ప్రతిభావంతుల ప్రోత్సాహం, పేద కుటుంబాలకు ఆర్థిక సాయం, ఆరోగ్య శిబిరాలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి అనేక కార్యక్రమాలను ఫౌండేషన్ ద్వారా చేపడుతూ సమాజ సేవలో తనదైన ముద్ర వేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, యువతకు ప్రోత్సాహం, సామాజిక బాధ్యతల నిర్వహణలో వీఎన్ఆర్ ఫౌండేషన్ చేస్తున్న కృషి ప్రజల్లో మంచి ఆదరణ పొందినట్లు చెబుతున్నారు. విద్య, సేవ, పరిపాలన, రాజకీయ అనుభవం అనే నాలుగు ప్రధాన అంశాలు నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని మరింత బలపరుస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండటం, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా వివిధ వర్గాల ప్రజల్లో మంచి గుర్తింపు సంపాదించుకోవడం ఆయన కు అదనపు బలంగా మారినట్లు తెలుస్తోంది. కరీంనగర్ నగరం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో మౌలిక వసతులు, ప్రణాళికా బద్ధమైన పట్టణాభివృద్ధి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నగర విస్తరణ వంటి అంశాల్లో దూరదృష్టి కలిగిన నాయకత్వం అవసరమ నే అభిప్రాయం వ్యక్తమవుతోంది. విద్యావేత్తగా, నిర్వాహకుడిగా, సామాజిక సేవకుడిగా, రాజకీయ నాయకుడిగా అనుభవం ఉన్న నరేందర్ రెడ్డి సుడా చైర్మన్‌గా బాధ్యతలు చేపడితే అభివృద్ధికి కొత్త దిశ లభించే అవకాశం ఉందని ఆయన మద్దతుదారులు పేర్కొంటున్నారు. మరోవైపు ప్రస్తుత సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కూడా మరోసారి అవకాశం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. దీంతో సుడా చైర్మన్ పదవిపై పోటీ ఆసక్తికరంగా మారినప్పటికీ, ప్రస్తుతం కాంగ్రెస్ వర్గాల్లో వూట్కూరి నరేందర్ రెడ్డి పేరు ప్రధానంగా చర్చకు వస్తోంది. పార్టీ విధేయత, ముఖ్యమంత్రి ప్రకటించిన అవకాశాల విధానం, రాష్ట్ర నాయకత్వం తో సత్సంబంధాలు, విద్యారంగంలో విశేష కృషి, వీఎన్ఆర్ ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు, పరిపాలనా అను భవం వంటి అనేక అనుకూల అంశాలు ఒకేచోట కలిసివస్తుండ టంతో సుడా తదుపరి చైర్మన్‌గా వూట్కూరి నరేందర్ రెడ్డి పేరు బలంగా వినిపిస్తోంది. అయితే తుది నిర్ణయం కాంగ్రెస్ అధిష్టానండి కాబట్టి ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానం తీసుకోనున్న నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## ఆయుర్వేద చికిత్సఆశ్రమాన్ని పర్యవేక్షించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ జూన్ 6 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ నియోజకవర్గం కడెం మండలం నవాబ్ పేట్ ఆయుర్వేద చికిత్స ఆశ్రమం సత్యం ట్రెడిషనల్,మెడిసినల్ యోగా ట్రస్ట్ ను కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా రహదారిలో గల ఆశ్రమాన్ని నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పర్యవేక్షించారు అక్కడి ప్రత్యేకతలను నిర్వాహకులు సత్యంను అడిగి తెలుసుకున్నారు,ఆయుర్వేదం, తో పాటు ప్రకృతి పరంగా అందిస్తున్న చికిత్సను ,అక్కడి ప్రకృతి వనంలో నిర్వాహకులు పెంచుతున్న ఆర్గానిక్ పండ్ల ఇతర వైద్యానికి సంబంధించిన చెట్లను పర్యవేక్షించారు,ఆర్గానిక్ ద్వారా రకరకాల పండ్ల చెట్లను పెంచడం బాగుందని అని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు.ఆయుర్వేదం ద్వారా ఇక్కడే ప్రజలకు సేవలు అందించడం మంచి వాతావరణాన్ని ఎంచుకొని ఆశ్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, ఆయుర్వేద డాక్టర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా జీఎంగా బాధ్యతలు స్వీకరించిన రమేష్‌కు విశ్రాంత కార్మికుల ఘన సన్మానం



**మంచిర్యాల, 6, జూన్ (ప్రజాజ్యోతి):**సింగరేణి కాలరీస్ కంపెనీ బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన రమేష్‌ను సింగరేణి వాలంటరీ రిటైర్మెంట్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శనివారం గోలేటి జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు రమేష్‌కు శాలువా కప్పి, పూల బొకే అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏరియా అభివృద్ధితో పాటు కార్మికులు, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని అసోసియేషన్ నాయకులు కోరారు. విశ్రాంత కార్మికుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కొమురం భీం జిల్లా సింగరేణి వాలంటరీ రిటైర్మెంట్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బూడిద గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడు గుర్రపు గంగయ్య, ప్రధాన కార్యదర్శి బాసబోయిన రవీందర్, పోటు బాబు, కోశాధికారి కే. యాదగిరి, నల్లగొండ సదాశివ్, దాసరి రాజేశ్వరరావు, ముద్దం సత్తయ్య, గంగిశెట్టి శ్రీనివాస్, ఎం. లక్ష్మీనారాయణ, పత్తెం రంగయ్య, కంబాల విజయ్, దుర్గం శంకర్, మీనావేణి ఓదెలు, చిలుకూరి బానయ్య, కామాద్రి మల్లేష్, సీహెచ్. మోహన్ గౌడ్, రామిల్ల లక్ష్మయ్య, గోళం పోశం, జాడి, దాడి అంకులు బాపు తదితరులు పాల్గొన్నారు.

## భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు బండారి భూమేష్‌కు బిర్సా అవార్డు



**రామకృష్ణాపూర్,జూన్ 6 (ప్రజా జ్యోతి):**రామకృష్ణాపూర్‌కు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు బండారి భూమేష్‌కు బిర్సా ముండా జాతీయ ఉపాధ్యాయ అవార్డు-2026 లభించింది. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల గఢ్‌పూర్‌లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఆయన, విద్యా రంగంలో చేసిన విశేష సేవలు, సామాజిక కార్యక్రమాలు, బోధనలో చూపిన ప్రతిభకు గాను ఈ పురస్కారాన్ని అందుకున్నారు.ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని చంపారన్‌లో శిక్ష సాగర్ ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి తిరుపతి రెడ్డి, సహచర ఉపాధ్యాయులు భూమేష్‌ను అభినందించారు.

# నాలుగు లేబర్ కోడ్లను అత్యవసరంగా అమలు చేయాలన్న యాజమాన్య ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తున్నాము

### ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి డి.డి. రామానందన్

### సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు

**మంచిర్యాల, 6, జూన్ (ప్రజాజ్యోతి):**కోల్ ఇండియాలో నాలుగు లేబర్ కోడ్లను అత్యవసరంగా అమలు చేయాలన్న యాజమాన్య ప్రయత్నాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అలాగే జేబీసీసీఐని తక్షణమే ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి డి.డి. రామానందన్ డిమాండ్ చేశారు కోల్ ఇండియా ప్రధాన కార్యాలయంలో జరిగిన అపెక్స్ జేసీసీ సమావేశంలో సీఐటీయూ తరపున ప్రధాన కార్యదర్శి డి.డి. రామానందన్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం అయన మాట్లాడుతూ, ఈ రెండు అంశాలపై యాజమాన్యం నుంఛి సంతృప్తికరమైన సమాధానం రాలేదని ప్రధాన కార్యదర్శి డి.డి. రామానందన్ తెలిపారు. కోల్ ఇండియా ప్రధాన కార్యాలయంలో జరిగిన అపెక్స్ జేసీసీ సమావేశంలో ఈ అంశాలపై చర్చ జరిగినప్పటికీ, యాజమాన్యం నిర్ణయం తీసుకోకుండా వాటిని తదుపరి సమావేశానికి వాయిదా వేసినట్లు తెలిపారు .కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, వేతనాలు, సంక్షేమంపై తీవ్ర ప్రభావం చూపే నాలుగు లేబర్ కోడ్ల అమలును ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమని ఆయన స్పష్టం చేశారు. గని కార్మికుల వేతన




సవరణకు సంబంధించిన 12వ వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేసి చర్చలు ప్రారంభించాలి అని ఫెడరేషన్ తరఫున డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐసిడబ్ల్యుఎఫ్ ) కార్మికుల ప్రయోజనాల కోసం ఈ సమస్యలపై భవిష్యత్తులో కూడా నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని డి.డి. రామానందన్ స్పష్టం చేశారు .అదేవిధంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి, జేబిసిసిఐ సభ్యులు మంద నరసింహారావు కూడా మట్లాడుతూ, నాలుగు లేబర్ కోడ్ల అమలును వెంటనే నిలిపివేయాలని, జేబిసిసిఐ ని తక్షణమే ఏర్పాటు చేయాలని, 12వ వేతన కమిటీ వెంటనే ప్రారంభించాలన్నారు . లేబర్ కోడ్లు అమలైతే కార్మికుల ఉద్యోగ భద్రత, వేతనాలు, సంక్షేమ హక్కులు తీవ్రంగా దెబ్బతింటాయని సీఐటీయూ హెచ్చరించిందని తమ నినాదం "కార్మికుల హక్కులు కాలరాస్తే.. ప్రతిఘటన తప్పదని అన్నారు . సీఐటీయూ యూనియన్ కార్మికుల రక్షణగా ఉంటుందని దేశ అభివృద్ధికి ఆధారం ఐక్య పోరాటం మని అపుడే విజయం సాధ్యమని అన్నారు.

# నీట్ పరీక్షలను పూర్తి బందోబస్తు మధ్య నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**కొమరం భీం జిల్లా ప్రతినిధి ( వాంకిడి ) జూన్ 06 ప్రజా జ్యోతి**



తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న నీట్ పరీక్షలను పోలీసు బందోబస్తు మధ్య పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు అన్నారు హైదరాబాద్ నుండి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ ఆరోగ్య కార్యదర్శి క్రిస్టియానా శాంతి భద్రతల డి.జి. మహేష్ భగవత్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి.లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో నీట్ పరీక్ష నిర్వహణ, మాసంగి వరి ధాన్యం కొనుగోలు వేగవంతం, జూన్ 9న హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో స్వయం సహాయక సంఘాలకు బస్సుల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జూన్ 21వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించనున్న నీట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. నైరుతి రుతుపవనాలు త్వరలో రాష్ట్రంలో ప్రవేశిస్తున్నందున యాసంగి వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, కొనుగోలు ప్రక్రియ చివరి దశలో ఉన్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 9వ తేదీన హైదరాబాద్ లోని పరేడ్ మైదానంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు బస్సులు అందజేసే కార్యక్రమం ఉన్నందున మహిళలను బస్సులలో జాగ్రత్తగా హైదరాబాద్ కు తీసుకురావాలని అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ కార్యక్రమాలను సమర్ధవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా



కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, ఎస్.పి. నితికా పంత్ అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్ ఎం.డేవిడ్ లతో కలిసి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న నిర్వహించే నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిబంధనల ప్రకారం పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యాసంగి మరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశలో ఉన్నందున తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 9న హైదరాబాద్ లోని పరేడ్ మైదానంలో స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా బస్సుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా నుండి మండలానికి ఒక బస్సు చొప్పున 15 బస్సులలో స్వయం సహాయక సంఘాల మహిళలను తరలించడానికి చర్యలు తీసుకోవాలని, హైదరాబాద్ కు బస్సులు సురక్షితంగా చేరుకునేలా పూర్తిస్థాయి ఏర్పాటు చేయాలని తెలిపారు కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, నీట్ పరీక్షల ముఖ్య పర్యవేక్షకులు, జిల్లా పౌర సరఫరాల మేనేజర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రెండవ వార్డు గ్రామసభలో కౌన్సిలర్ రాజ గంగన్నను సన్మానించిన అంగన్వాడి,వార్డ్ ఆఫీసర్ స్టాఫ్



**ఖానాపూర్ జూన్ 6 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణంలోని రెండో వార్డులో గ్రామసభ సందర్భంగా శనివారం అవార్డు కౌన్సిలర్ తాళ్లపల్లి రాజగంగన్న ను మున్సిపల్ రెండో వార్డ్ అధికారి స్టాఫ్ తో పాటు శివాజీ నగర్ అంగన్వాడి టీచర్ సిబ్బంది సన్మానించారు ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరల పంపిణీ తో పాటు వివిధ వార్డు సమస్యల తోపాటు కొత్తగా పెన్షన్ తదితర దరఖాస్తులను స్వీకరించారు

## బదిలీపై కార్పొరేట్‌కు వెళుతున్న డీవై పీఎం రాజేష్‌కు ఘన వీడ్కోలు



**మంచిర్యాల, 6, జూన్ (ప్రజాజ్యోతి):** ఇటీవల జరిగిన బదిలీల్లో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా పర్సనల్ విభాగం డిప్యూటీ పర్సనల్ మేనేజర్ (డీవై పీఎం) ఎం. రాజేష్ కార్పొరేట్ కార్యాలయానికి బదిలీ కావడంతో శనివారం ఆయనకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం నుంచి రిలీవ్ అవుతున్న సందర్భంగా పర్సనల్ విభాగం అధికారులు, ఉద్యోగులు, గుర్తింపు సంఘం ప్రతినిధులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగం అధికారులు, ఉద్యోగులు రాజేష్‌కు శాలువా కప్పి సన్మానించి, ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు రాజేష్‌తో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ, ఆయన విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, సహృదయతను ప్రశంసించారు. గుర్తింపు సంఘం జీఎం చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య నేతృత్వంలో ఏఐటీయూసీ ప్రతి నిధులు కూడా రాజేష్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్కే-5లో సంక్షేమ అధికారిగా, అనంతరం జీఎం కార్యాలయంలో పర్సనల్ ఆఫీసర్‌గా, ప్రస్తుతం డిప్యూటీ పర్సనల్ మేనేజర్‌గా రాజేష్ అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ అన్నారు. కార్పొరేట్ కార్యాలయంలో కూడా తన ప్రతిభను చాటుకొని మంచి గుర్తింపు సాధించాలని, భవిష్యత్తులో సింగరేణి సంస్థలో మరిన్ని కీలక బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అందరి మన్ననలు పొందిన అధికారిగా రాజేష్ పేరు నిలిచిందని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, గుర్తింపు సంఘం జీఎం చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, డీవై పీఎం కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ అధికారులు ప్రశాంత్, సురేందర్, సంక్షేమ అధికారి రమేష్ నాయక్, పర్సనల్ విభాగం సిబ్బంది, గుర్తింపు సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వీలున్నంత ప్లాస్టిక్ ప్లేట్లు గ్లాసుల వినియోగం తగ్గించి స్టీల్ ప్లేట్ లు వాడేలా అందరు ఆలోచనచేయాలి

### శ్రీరాంపూర్ ఏరియా జిఎం. మునిగంటి శ్రీనివాస్

### నేడు ప్రపంచవ్యాప్తంగా పర్యావరణానికి ప్లాస్టిక్ ఎంతో ప్రమాదకరంగా మారింది

### ప్రకృతి మిత్ర సంస్థ వ్యవస్థాపకులు గుండేటి యోగేశ్వర్ రావు






**మంచిర్యాల, 6, జూన్ (ప్రజాజ్యోతి):**వీలున్నంత ప్లాస్టిక్ ప్లేట్లు గ్లాసుల వినియోగం తగ్గించి స్టీల్ ప్లేట్ లు వాడేలా అందరు ఆలోచనచేయాలని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సూచించారు . ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కొనసాగుతున్న పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా ప్రకృతి మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమాన్ని శ్రీరాంపూర్ ఏరియ శనివారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ గ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంస్థ ద్వారా ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించుకునే నిత్యావసర మట్టి, వెదురు పాత్రలు, వస్తువులతో పాటు పేపర్, జూట్ బ్యాగులతో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించగల మట్టి, వెదురు, చెట్ల బెరడు వంటి పర్యావరణ హిత పదార్థాలతో తయారైన నిత్యావసర వస్తువులు, వంట పాత్రలు, ప్లేట్లు, స్పూన్లు, కాటన్ మరియు జూట్ బ్యాగులు, మట్టి విత్తన వినాయక విగ్రహాలు వంటి ఉత్పత్తులను నిర్వాహకులు ప్రదర్శించారు. ఈ స్టాల్స్‌ను జీఎం శ్రీ మునిగంటి శ్రీనివాస్‌గారు ఆసక్తిగా పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. అలాగే జూట్ బ్యాగులు, బట్ట సంచులను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి మిత్ర సంస్థ వ్యవస్థాపకులు గుండేటి యోగేశ్వర్ రావు మాట్లాడుతూ, తమ సంస్థ ప్రకృతిని కాపాడేందుకు చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలుగుతున్న తీవ్ర ప్రమాదాన్ని వివరించి, దానికి ప్రత్యామ్నాయంగా పర్యావరణ హిత ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ గ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ దేశ విద్యుత్ అవసరాల కోసం మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నప్పటికీ, పర్యావరణ పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా 15 వేల హెక్టార్లలో 5.5 కోట్లకుపైగా మొక్కలు నాటినట్లు, శ్రీరాంపూర్ ఏరియాలో 1500 హెక్టార్లలో 22 లక్షలకు పైగా మొక్కలు నాటినట్లు వివరించారు. ఖాళీ ప్రదేశాలు, ఓబీ డంపులు, పరిసర గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటడమే కాకుండా అటవీ శాఖకు కూడా మొక్కలు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వినియోగాన్ని తగ్గించి స్టీల్ పాత్రలు వినియోగించే దిశగా ప్రతి ఒక్కరూ ఆలోచించాలని పిలుపునిచ్చారు. సంస్థ కూడా ఆ దిశగా ముందడుగు వేస్తుందని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ టు జీఎం ఎన్. సత్యనారాయణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ వీరేశం, విశ్రాంత అటవీ అధికారి మల్లయ్య, ఫారెస్ట్ అధికారి సురేష్, నస్పూర్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు బస్కర్ల రాజేశం, శ్రీరాంపూర్ ఏరియా ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్‌గౌడ్, పర్యావరణ ప్రేమికులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో షీ టీమ్ సేవలు మరువలేము.

**డిసిపి ఎగ్గడి భాస్కర్.**



**లక్షెట్టిపేట జూన్ 06(ప్రజాజ్యోతి):**శాంతి భద్రతల పరిరక్షణలో షీ టీమ్ సేవలు మరువలేమని మంచిర్యాల డిసిపి భాస్కర్ అన్నారు. పట్టణంలోని ఎల్ కే గార్డెన్లో శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభ( వార్డు సభ) లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ మహిళలను ఆకతాయిలు వేధించిన వెంటనే 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఫోన్ చేసిన క్షణాల్లో పోలీసులు అక్కడ చేరుకుంటారని ఫోన్ చేసిన వారి వివరాలు బయటకు రాకుండా గోప్యంగా ఉంచుతారన్నారు. ఇటీవల గంజాయితో యువత చెడిపోతుందని మన ప్రాంతంలో ఇప్పటికే గంజాయి సేకరించిన విక్రయించిన వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని, గ్రామాల్లో ఎవరి పైన గంజాయి తాగినట్లు విక్రయించినట్లు అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గంజాయి మత్తులో యువత చెడిపోవడం కాకుండా వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వాళ్ళ జీవితాలను బాగు చేసే వాళ్ళం కావాలంటే తప్పకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు చాలా ఇబ్బందులు పడతామని వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలన్నారు. గ్రామ సభకు హాజరైన డీసీపీ మున్సిపల్ చైర్ పర్సన్ దొంత అంజలి- నరసయ్య, కమిషనర్ విజయ్ కుమార్ తో పాటు వార్డు కౌన్సిలర్లు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దిలీప్ కుమార్, లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్, షీ టీం ఎస్సై హైమ, ఏవో శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీపీపీ డిప్యూటీ పర్సనల్ మేనేజర్‌గా ఎస్‌వీ రాజేశ్వర్‌రావు బాధ్యతల స్వీకరణ



**జైపూర్, జూన్ 6:**ప్రజా జ్యోతి సింగరేణి అధికారుల బదిలీలలో భాగంగా బెల్లంపల్లి ఏరియా నుండి ఎస్టీపీపీకి బదిలీపై వచ్చిన డిప్యూటీ పర్సనల్ మేనేజర్ ఎస్‌వీ రాజేశ్వర్‌రావు శుక్రవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన ఎస్టీపీపీ ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ (ఈ అండ్ ఎం) మదన్ మోహన్‌ను కలిసి రిపోర్ట్ చేశారు. అనంతరం జీఎం మదన్ మోహన్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఎస్టీపీపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్ చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిసిన రాజేశ్వర్‌రావు, పర్సనల్ విభాగాధిపతిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పర్సనల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి ఘనంగా ఆహ్వానించారు.అనంతరం పర్సనల్ విభాగంలోని సిబ్బందితో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అలాగే వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది రాజేశ్వర్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్, సీనియర్ అసిస్టెంట్లు శ్రీనిధి, అరుణ, శశిధర్, సీనియర్ సెక్యూరిటీ గార్డ్ గోపాల్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల సన్నద్ధతకు కాంగ్రెస్ బీఎల్‌ఏలకు శిక్షణ

### పార్టీ విజయానికి బీఎల్‌ఏలే బలమైన సైన్యం: ఆత్రం సుగుణక్క



**ఆసిఫాబాద్, జూన్ 6 ప్రజా జ్యోతి** ఎన్నికల ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) కీలక పాత్ర పోషించాలని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆసిఫాబాద్ పట్టణంలోని ఓడ్డేపల్లి గార్డెన్‌లో నిర్వహించిన బీఎల్‌ఏల ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.ఓటరు జాబితాల పరిశీలన, సవరణలు, కొత్త ఓటర్ల నమోదు, ఎన్నికల నిబంధనలపై ప్రతి బీఎల్‌ఏ పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పార్టీ బలోపేతం, ఎన్నికల సన్నద్ధతలో భాగంగా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో పార్టీకి మరింత బలం చేకూరుస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో మోహన్, నరేష్ రాథోడ్ బీఎల్‌ఏలకు ఎన్నికల సంఘం నిబంధనలు, ఓటరు జాబితా నిర్వహణ, బూత్ స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సవివరంగా శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీర శ్యామ్ నాయక్, మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, డీసీసీ నాయకులు తారిక్, భీమ్రావు, గాదెవేణి మల్లేష్, విజయ్, శోభన్, కమల్‌నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఇప్పుడు ఉన్నవి 26.51 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు మాత్రమే

**2014 నుంచి 2024 మధ్య సగటున 50 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు గతంతో పోల్చితే ఇదే అతి తక్కువ బొగ్గు స్టాక్ సింగరేణి యాజమాన్యం వివరణ చేయబోయే పనిపై సంపూర్ణ అవగాహన కోసమే సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన కాంట్రాక్టులు మధ్యలో ఆపేసిన ఉదంతాల వల్లే ఈ నిబంధన అమలు మెడికల్ బోర్డుపై బాధితులు, యాజమాన్యం ఫిర్యాదుల నేపథ్యంలో కొనసాగుతున్న ఏసీబీ విచారణ మెడికల్ బోర్డు కేసులో ఇప్పటికే ఇద్దరి అరెస్టు...**

**మంచిర్యాల, 6, జూన్ (ప్రజాజ్యోతి):** 137 ఏళ్లుగా మైనింగ్ రంగంలో ఉన్న సింగరేణి కాలరీస్ దశాబ్దాలుగా దక్షిణాదిలో పలు రాష్ట్రాలకు నిరాటంకంగా బొగ్గు రవాణా చేస్తోందని, ఇందుకోసం సింగరేణి ఉత్పత్తి చేస్తున్న బొగ్గును రైలు మార్గం, రోడ్డు మార్గం ద్వారా ప్రతి నిత్యం రవాణా చేయడం జరుగుతోందని 39 గనులు ఉన్న సింగరేణిలో నిత్యం బొగ్గు ఉత్పత్తి, రవాణా జరుగుతున్న నేపథ్యంలో కొంత మొత్తంలో బొగ్గు స్టాక్ గా ఉండటం అత్యంత సహజం అని ఎంత స్టాక్ ఉందంటే.. ఈ ఏడాది కూడా సింగరేణి సంస్థలో ఈ నెల 4వ తేదీ వరకు 26.51 లక్షల టన్నుల బొగ్గు వివిధ ఏరియాల్లోని గనులు, సీహెచ్పీల్లో నిలువగా ఉందని సింగరేణి యాజమాన్యం శనివారం ఒక సుదీర్ఘ ప్రకటనలో స్పష్టం చేసింద . ఇది గత పదేళ్ల స్టాక్ చరిత్రలో అత్యల్పం. స్టాక్ గా ఉన్న బొగ్గును ఎప్పటికప్పుడు రైలు మార్గం మరియు రోడ్డు మార్గం ద్వారా అవసరమైన వినియోగదారులకు రవాణా చేయడం జరుగుతుంది. ఇది బొగ్గు కంపెనీలలో ఒక సహజమైన రవాణా పరిణామం.

**గతంలో సగటున 50 లక్షల నిల్వలు.. ......**

ముఖ్యంగా బొగ్గు ఉత్పత్తి ఎక్కువగా జరిగే నవంబరు నుంచి మే మాసాల మధ్య బొగ్గు నిల్వలు పేరుకుపోతూ ఉంటాయని, ఇలా ఉన్న బొగ్గు నిల్వలను పలు కారణాల వల్ల ఉత్పత్తి తగ్గిన సమయంలో వీటిని రోడ్డు, రైలు మార్గాల ద్వారా థర్మల్ కేంద్రాలకు సరఫరా చేస్తూ రావడం ఏళ్ల తరబడి కొనసాగుతూ వస్తున్న ఆనవాయితీ అని, 2014 నుంచి కూడా ఇదే విధంగా బొగ్గు నిల్వలు ఉంటున్న విషయం గమనార్హం. 2015-16లో 70 లక్షల టన్నులు, 2016-17 లో 74 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు రికార్డు అయింది. 2014 నుంచి 2024 వరకు సగటును 50 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు గనులు, సీహెచ్పీల వద్ద ఉన్న విషయం గమనార్హం అని వివరించింది

**వర్షాకాలం థర్మల్ విద్యుత్ అవసరాల కోసం స్టాక్ అత్యవసరం కూడా..**

ముఖ్యంగా వర్షాకాలం కోసం కూడా బొగ్గు నిల్వలు ఉండటం అత్యవసరమని, లేనిపక్షంలో థర్మల్ కేంద్రాలకు సరిపడా బొగ్గును రవాణా చేయలేని పరిస్థితులు ఉంటాయని, థర్మల్ పవర్ స్టేషన్ల అవసరాలకు 15 రోజులపాటు సరిపడేలా కనీసం 30 లక్షల టన్నుల బొగ్గు నిల్వలను సిద్ధంగా ఉంచడం జరుగుతుందని, తద్వారా వర్షాకాలంలో విద్యుత్ కేంద్రాలకు నిరాటంకంగా బొగ్గు సరఫరా చేయడానికి అవకాశం ఉంటుందని, దేశంలో ప్రతి బొగ్గు కంపెనీ వద్ద కూడా ఇలాంటి నిల్వలు ఉండటం అత్యంత సహజం. అవసరం కూడా అని వివరించింది .

**సైట్ విజిట్ సర్టిఫికేట్ ఎందుకు ప్రవేశపెట్టామంటే...**

సింగరేణి కాలరీస్ లో ఓవర్ బర్డెన్ తొలగింపు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు అతి కీలకమైనది. సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే బొగ్గు పొరలపై ఉండే పై మట్టి (ఓవర్ బర్డెన్) ను సకాలంలో తొలగించాల్సి ఉంటుందని, ఈ ఓవర్ బర్డెన్ తొలగింపు పనులను కాంట్రాక్టర్ల ద్వారా చేపట్టడం జరుగుతుందని, సింగరేణి కాంట్రాక్టులను బహిరంగ టెండర్ల ద్వారానే కాంట్రాక్టర్లకు అప్పగించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో ఎక్కువశాతం ఓవర్ బర్డెన్ టెండర్లలో, కాంట్రాక్టర్లు స్థానిక భౌగోళిక-- గనుల పరిస్థితులు, సామాజిక-- రాజకీయ పరిస్థితులు, మౌలిక వసతులు మొదలైన వాటిని సమగ్రంగా అంచనా వేయకుండా టెండర్లలో పాల్గొంటున్నారని, స్థానిక పరిస్థితులపై అవగాహన, అంచనా లేక కొందరు కాంట్రాక్టర్లు ఓవర్ బర్డెన్ పనులను ఆపివేయడం లేదా మందకొడిగా నిర్వహించడం వంటివి చేశారని, దీని ఫలితంగా పనితీరు దెబ్బతిని, సింగరేణికి బొగ్గు ఉత్పత్తి లో నష్టం, కాంట్రాక్టర్లకు ఆర్థిక నష్టం జరుగుతూ, న్యాయ సమస్యలు కూడా ఉత్పన్నమవుతు న్నాయని, శ్రీరాంపూర్ ఓసీ-2 ప్రాజెక్టులో, శ్రీరాంపూర్ ఏరియాలోని ఐకె ఓసీలో సైట్ను సరిగ్గా అంచనా వేయకపోవడం వల్ల ఓవర్ బర్డెన్ తొలగింపు పనులను మధ్యలో వదిలేయడం జరిగిందని ఫలితంగా కంపెనీ నిర్దేశించుకున్న లక్ష్యాలకు విఘాతం కలిగిందని తెలిపింది.




**సైట్ విజిట్ ముఖ్య ఉద్దేశం ఇదే.......**

టెండర్లలో పాల్గొనే వారు పని ప్రదేశ పరిస్థితులు, భద్రతా ప్రమాణాలు, పనుల పరిధి తదితర అంశాలను పూర్తిగా అవగాహన చేసుకోవడమే సైట్ విజిట్ ముఖ్య ఉద్దేశం మని ,అన్ని పరిస్థితులు, మార్పులను పరిగణలోకి తీసుకొని రేట్లు కోట్ చేస్తాడని నిర్ధారించడమే దీని లక్ష్యం. ఇది పోటీని పరిమితం చేయడానికి మాత్రం కాదని, ఆరోగ్యకరమైన పోటీ మరియు పనుల సమర్థవంతమైన అమలుకు దోహదపడేందుకు తీసుకున్న చర్య అని, సంపూర్ణ అవగాహనతో పకడ్బందీ ప్రణాళికతో ఓబి తొలగింపు జరుగుతుందని భావిస్తూ తీసుకున్న చర్య అని స్పష్టం చేసింది.

**ఎప్పటి నుంచి ప్రవేశపెట్టారు.. ఫలితం ఎలా ఉంది.....**

సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన కేవలం సింగరేణిలోనే కాదు అనేక ప్రభుత్వ సంస్థలలో, ప్రైవేటు సంస్థల్లో కూడా ఇప్పటికే అమలులో ఉంది. సింగరేణిలో మే 2025 నుండి ఓవర్ బర్డెన్ టెండర్లకు సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధనను ప్రవేశపెట్టారు. ఈ విధానం ఇప్పటికే ఎం /ఎస్ జీఎండీసీ (గుజరాత్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్), గుజరాత్, ఎం/ఎస్ జీఐపీసీఎల్ (గుజరాత్ ఇండస్ట్రీస్ పవర్ కంపెనీ లిమిటెడ్), గుజరాత్, ఎం/ఎస్ ఎన్ఎండీసీ (నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్) సంస్థలు, కొన్ని సౌర విద్యుత్ ప్రాజెక్టులు మరియు ఈ పి సి కాంట్రాక్టుల్లో అమల్లో ఉంది. సింగరేణిలోనే 2018, 2021, 2023 సంవత్సరాల్లో కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లకు సిఎంపిడిఐ (కోల్ ఇండియా అనుబంధ సంస్థ) సలహా మేరకు సైట్ విజిట్ సర్టిఫికేట్లు తప్పనిసరిగా చేశారని, సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత మంజూరైన టెండర్లు ఎలాంటి సమస్యలు లేకుండా మంచి పనితీరుతో కొనసాగు తున్నాయని, సదరు కాంట్రాక్టు పనుల్లో ఓవర్ బర్డెన్ తొలగింపు పనులు నిరాటంకంగా జరుగుతున్నాయని ఇతర సంస్థలలో కూడా సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం అమల్లో ఉండటం, కాంట్రాక్టర్ల నుంచి ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదని సైట్ విజిట్ కోసం వచ్చే అన్ని కాంట్రాక్టర్లకు సింగరేణి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, సైట్ను సందర్శించిన ప్రతి కాంట్రాక్టర్కు సైట్ విజిట్ సర్టిఫికెట్లను సింగరేణి జారీ చేస్తోందన్నారు.

**గత మెడికల్ బోర్డుల పై ఏసీబీ విచారణ...........**

సింగరేణిలో డిపెండెంట్, కారుణ్య ఉద్యోగాల నియామకాల కోసం మెడికల్ బోర్డును కొనసాగించడం జరుగుతోందని, అయితే ఈ ఉద్యోగ నియామకాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని, పలువురు దళారులుగా మారి అమాయకులైన కార్మికులను మోసం చేస్తూ పెద్ద ఎత్తున డబ్బులు తీసుకుంటున్నారన్న ఆరోపణలు వచ్చాయని, ఈ నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం మెడికల్ బోర్డు ప్రక్షాళనలో భాగంగా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని, ఏసీబీ విచారణలో ఇద్దరు ఉద్యోగుల ను అరెస్టు చేయడం, వారిపై శాఖాపరమైన చర్యలు కూడా తీసుకోవడం జరిగిందని, ఈ మొత్తం వ్యవహారంపై ఏసీబీ విచారణ కొనసాగుతోందని, మరోవైపు సింగరేణి విజిలెన్స్ విభాగం కూడా ఈ ఆరోపణలపై డిపార్ట్మెంటల్ ఎంక్వైరీని కొనసాగిస్తోందని యాజమాన్యం వివరించింది .

# బిజెపి నాయకులు, కార్యకర్తలను విమర్శించే నైతిక హక్కు ఎంపీ గడ్డం వంశీ కృష్ణకు లేదు

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్



**మంచిర్యాల, 6, జూన్ (ప్రజాజ్యోతి):** తాత, తండ్రుల రాజకీయ వారసత్వంతో రాజకీయాల్లోకి వచ్చి ఎంపీగా ఎన్నికైనంత మాత్రాన కష్టపడి పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలను విమర్శించే నైతిక హక్కు ఎంపీ గడ్డం వంశీ కృష్ణకు లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ అన్నారు. ఎంపీ వంశీ కృష్ణ ఇటీవల బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లితో పాటు పార్టీ కార్యకర్తలపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శనివారం మంచిర్యాల రైల్వే స్టేషన్ ప్రాంతంలో బీజేపీ నాయకులు ఆందోళన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీ చిత్రపటాన్ని ప్రదర్శిస్తూ ప్రజలను గుర్తించారా అంటూ ప్రశ్నించారు. అనంతరం విలేకరులతో నగునూరి వెంకటేశ్వర గౌడ్ మాట్లాడారు. కొన్ని సంవత్సరాలుగా రైల్వే స్టేషన్ ఎదుట ఏర్పాటు చేసిన మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి విగ్రహం ముసుగులోనే ఉండి పోయిందని, దానిని ఆవిష్కరించకుండా తండ్రి, కొడుకులు ఆయన జ్ఞాపకాన్ని అవమానించారని విమర్శించారు. సొంత తాత విగ్రహాన్నే ఆవిష్కరించలేని వారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి, జిల్లాకు అందిస్తున్న వేల కోట్ల రూపాయల నిధులపై అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తలు వారసత్వ రాజకీయాలతో కాకుండా పార్టీ సిద్ధాంతాలు, దేశాభివృద్ధి కోసం కష్టపడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఎంపీగా ఎన్నికైన తర్వాత సొంత ప్రభుత్వంలోనే అధికారులు తనకు ప్రోటోకాల్ ఇవ్వడం లేదని, సమావేశాలకు ఆహ్వానించడం లేదని బహిరంగంగా వ్యాఖ్యానించిన వ్యక్తి వంశీ మాత్రమేనని ఎద్దేవా చేశారు. మరోవైపు తానే గొప్పవాడినని ప్రచారం చేసుకుంటూ అన్ని నిధులు తానే తీసుకొచ్చానని చెప్పుకోవడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని అన్నారు. మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో కీలక రైళ్ల నిలుపుదల అంశాన్ని కూడా సాధించలేకపోయిన ఎంపీ, కేంద్ర నిధులన్నీ తన వల్లే వచ్చాయని చెప్పడం హాస్యాస్పదమని నగునూరి వెంకటేశ్వర గౌడ్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దుర్గం అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఎనగందుల కృష్ణమూర్తి, జోనల్ అధ్యక్షుడు అమీర్ శెట్టి రాజు, కుర్రి చక్రవర్తి, సత్రం రమేష్, కౌన్సిలర్లు కస్తూరి నాగరాజు, బొట్ల అనిత సత్యనారాయణతో పాటు జిల్లా, కార్పొరేషన్ స్థాయి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్‌లో డ్రగ్ కంట్రోల్ ప్రత్యేక బృందాల ఏర్పాటు

గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యం

ప్రజల సహకారంతో అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతాం

రామగుండం పోలీస్ కమిషనర్



**మంచిర్యాల, 6, జూన్ (ప్రజాజ్యోతి):** యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, సరఫరా, నిల్వ, విక్రయం, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రత్యేక కార్యాచరణను ప్రారంభించింది. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలో సర్కిల్ స్థాయిలో డ్రగ్ కంట్రోల్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. ఇప్పటికే కమిషనరేట్‌లో ఒక ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో రెండు యాంటీ నార్కోటిక్ బృందాలు పనిచేస్తున్నాయని, వాటికి అదనంగా సర్కిల్ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం ద్వారా మత్తు పదార్థాల నిర్మూలన చర్యలను మరింత వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ బృందాలు గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా మూలాలను గుర్తించడంతో పాటు వాటి సరఫరా వ్యవస్థను ఛేదించేందుకు ప్రత్యేకంగా పనిచేస్తాయన్నారు. మత్తు పదార్థాల అక్రమ వ్యాపారంపై సమగ్ర నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు, ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని, ప్రత్యేక బృందాలు సమాచార సేకరణ, గూఢచారి వ్యవస్థ బలోపేతం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో ప్రత్యేక దాడులు నిర్వహించి మత్తు పదార్థాల వ్యాపారులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసు కుంటాయని అన్నారు . ప్రజల సహకారం లేకుండా మత్తు పదార్థాల నిర్మూలన సాధ్యం కాదని పేర్కొన్న సీపీ, కమిషనరేట్ పరిధిలో ఎక్కడైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల సరఫరా, రవాణా, నిల్వ, విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే రామగుండం పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656597కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు అవసరమైన రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారడం వల్ల కుటుంబాలు, సమాజం తీవ్రంగా నష్టపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు భవిష్యత్ తరాల అభివృద్ధికి పెద్ద అడ్డంకిగా మారుతున్నాయని అన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పించాలని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలన కోసం పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని, మత్తు రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని సీపీ అంబర్ కిశోర్ ఝా పిలుపునిచ్చారు.

## మంత్రి వివేక్ దంపతుల పెళ్లి రోజు వేడుకలు



**రామకృష్ణాపూర్,జూన్ 6 (ప్రజా జ్యోతి):** చెన్నూరు శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,సరోజ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మంత్రి దంపతులు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం షెడ్ అనాథాశ్రమంలో అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టారు.?ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మంత్రి వివేక్ బాధ్యతలు చేపట్టిన తర్వాత స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, ఏటీసీల ఏర్పాటు, గిగ్ వర్కర్ల బిల్లు,కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను 34.95 శాతం పెంచుతూ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భీమ మల్లేష్, ప్రభాకర్, ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు బత్తుల వేణు, గోపు రాజం, ఏల్పుల సత్యనారాయణ సీనియర్ నాయకులు మొట్టే సుధాకర్, మాజీ కౌన్సిలర్ పోలం సత్యనారాయణ, కార్యదర్శులు కూనారపు శివ, పైడాకుల శ్రీనివాస్, బైర మల్లేష్, శ్రీనివాసరావు, నర్రా శ్రీనివాస్, మహిళా నాయకురాళ్ళు దీప, రాజేశ్వరి, అనూష, నాయకులు జోగుల వెంకన్న, ఊటూరి చందు, ఆలేటి వెంకటేష్, అలుగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలో సమస్యల పరిష్కారానికి డిపిఓ ఆదేశం





**జన్నారం,జూన్ 6(ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం చింతగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి డా.వెంకటేశ్వర్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సర్పంచ్ సుతారి సుమలత అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామస్తులు తమ సమస్యలను అధికారుల ముందు ఉంచారు. గ్రామసభకు వచ్చిన వివిధ శాఖల అధికారులతో ప్రజల సమస్యల పై చర్చించిన డిపిఓ డా.వెంకటేశ్వరరావు, వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.99 రోజుల ప్రణాళిక లక్ష్యం ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లడం అని,ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ నాసాని రాజన్న,ఉప సర్పంచ్ కావ్య,పంచాయతీ కార్యదర్శి రాజన్న, స్పెషల్ ఆఫీసర్ నందన్ వర్మతో పాటు వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం.. నేరస్తులకు శిక్షే లక్ష్యం

## పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలి

## కోర్టు డ్యూటీ, లైజనింగ్ అధికారుల సమీక్షలో సీపీ అంబర్ కిశోర్ ఝా





**మంచిర్యాల, 6, జూన్ (ప్రజాజ్యోతి):** బాధితులకు సత్వర న్యాయం అందిస్తూ, నేరస్తులకు తప్పనిసరిగా శిక్ష పడేలా కృషి చేయడం ద్వారా పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం మరింత పెంపొందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. సీపీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కోర్టు డ్యూటీ, కోర్టు లైజనింగ్ పోలీస్ అధికారుల తో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలపై జరిగే నేరాలు, ఆస్తి సంబంధిత నేరాలు, శారీరక దాడులు తదితర కేసుల్లో నిందితుల కు శిక్షలు పడేలా పకడ్బందీగా దర్యాప్తు నిర్వహించి, బలమైన సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించాలని సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు దర్యాప్తు అధికారులు, కోర్టు డ్యూటీ సిబ్బంది, కోర్టు లైజనింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నేరస్తులకు శిక్షలు పడడం ద్వారా బాధితుల్లో న్యాయవ్యవస్థపై విశ్వాసం పెరగడంతో పాటు సమాజంలో నేరాల నియంత్రణకు కూడా దోహదపడుతుందన్నారు. ఎన్‌బీడబ్ల్యూలు సమన్ల అమలులో నిర్లక్ష్యం ఉండరాదని, కేసులు విచారణలో ఉన్నప్పుడు కేవలం కోర్టుకు హాజరు కావడం మాత్రమే కాకుండా నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడం కూడా పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. సమన్ల జారీ, అవసరమైతే నిందితుల ఆస్తుల జప్తు వంటి ప్రక్రియలను ఆలస్యం చేయకుండా వెంటనే చేపట్టాలని సూచించారు. రామగుండం కమిషనరేట్ పనితీరు కోర్టు డ్యూటీ, లైజనింగ్ అధికారుల పనితీరుపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ప్రజలు, ముఖ్యంగా బాధితులు పోలీసులను ఎంతో నమ్మకంతో ఆశ్రయిస్తారని, వారికి న్యాయం జరిగేలా చూడడం పోలీసుల బాధ్యత అని స్పష్టం చేశారు. సాక్షుల వాంగ్మూలాలు, సాంకేతిక ఆధారాలు, వైద్య ఆధారాలను సమగ్రంగా సేకరించి కోర్టుకు సమర్పిస్తేనే నేరస్తులకు శిక్షలు విధించడం సాధ్యమవుతుందని తెలిపారు. నేరం జరిగిన వెంటనే లేదా సంఘటన ప్రభావం తగ్గకముందే శిక్ష పడితే అది నేరస్తులపై తీవ్ర ప్రభావం చూపి, ఇతరుల్లో కూడా నేరాలకు పాల్పడాలనే ఆలోచనకు అడ్డుకట్ట వేస్తుందని,కాంటెస్టెడ్ కేసుల్లో నిందితులు బాధితులను బెదిరించే అవకాశం ఉంటుందని, అలాంటి సందర్భాల్లో కోర్టు డ్యూటీ అధికారులు బాధితులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే సంబంధిత ఎస్‌హెచ్‌వో లేదా ఉన్నతాధికారులకు తెలియజేయాలని ఆదేశించారు. సాక్షులు, ముద్దాయిలు కోర్టుకు హాజరయ్యేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బందికి వృత్తిపరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తనను సంప్రదించవచ్చని సీపీ తెలిపారు. సమర్థవంతంగా పనిచేసే సిబ్బందికి తగిన గుర్తింపు, ప్రోత్సాహకాలు అందజేస్తామని పేర్కొన్నారు. మీ పనితీరుతోనే బాధితులకు న్యాయం జరుగుతుందని, పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని చెప్పారు.అనంతరం పలు కేసుల్లో నిందితులకు శిక్షలు పడడంలో కీలక పాత్ర పోషించిన కోర్టు డ్యూటీ సిబ్బంది, కోర్టు లైజనింగ్ అధికారులను పోలీస్ కమిషనర్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కె. శ్రీనివాస్, చంద్రశేఖర్ గౌడ్, అనిల్ కుమార్, బాబురావు, వినీత, కోర్టు డ్యూటీ సిబ్బంది, కోర్టు లైజనింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పార్టీ విధేయత, పరిపాలనా అనుభవం, విద్యారంగ సేవలు, సామాజిక సేవలు కలిసొస్తాయా..!





**మంచిర్యాల, 6, జూన్ (ప్రజాజ్యోతి):** సుడా చైర్మన్ రేసులో ప్రముఖంగా వినిపిస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేరు

# బొరడలో సీసీ రోడ్డుకు శ్రీకారం

## భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ



**ఆసిఫాబాద్ జూన్ 6 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం జైత్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బొరద గ్రామంలో 3వ లైన్ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ, సర్పంచ్ కొలె జ్యోతి-పత్రు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.3 లక్షలతో ఈ సీసీ రోడ్డును నిర్మిస్తున్నట్లు సర్పంచ్ జ్యోతి-పత్రు తెలిపారు. గ్రామంలో రోడ్డు సౌకర్యం లేక వర్షాకాలంలో బురదమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గ్రామస్తుల వినతి మేరకు సీసీ రోడ్డు మంజూరు చేయించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, నాణ్యతా ప్రమాణాలతో త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ నాగ్ భూషణ్ కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. సీసీ రోడ్డు మంజూరు చేసినందుకు గ్రామస్తులు సర్పంచ్, మండల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అధికారికి సన్మానం



**మంచిర్యాల, 6, జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా పర్సనల్ విభాగంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ (డీవైపీఎం)గా విధులు నిర్వహిస్తూ కార్పొరేట్ కార్యాలయం, కొత్తగూడెంకు బదిలీపై వెళ్తున్న ఎం. రాజేష్ కు సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) శ్రీరాంపూర్ ఏరియా ఆధ్వర్యంలో శనివారం ఘన వీడ్కోలు సన్మాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు, అధికారులు రాజేష్ సేవలను కొనియాడుతూ, శ్రీరాంపూర్ ఏరియాలో ఆయన అందించిన సేవలు అభినందనీయమన్నారు. కొత్త బాధ్యతల్లో కూడా ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం తరపున డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్, గుర్తింపు సంఘం జీఎం కమిటీ ప్రతినిధి బద్రి బుచ్చయ్య, డీవైపీఎంలు కిరణ్, ప్రశాంత్, ఇంటర్నల్ ఆడిట్ ఫిట్ సెక్రటరీ రాజశేఖర్, సీహెచ్ సెక్రటరీ జిల్లాల రవి, ఏరియా స్టోర్ ఫిట్ సెక్రటరీ కుమారస్వామి, కట్ల రమేష్, చింతకాని సురేష్, రాజేష్, శ్రీనివాస్, శ్రీధర్ తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో రాజేష్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తుమ్మగూడలో ప్రజా పాలన గ్రామసభ ముగింపు

**గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం: ఎంపీవో సాయిరామ్**



**కేరమెరి, జూన్ 6 ప్రజా జ్యోతి** కేరమెరి మండలంలోని తుమ్మగూడ గ్రామపంచాయతీలో శనివారం ప్రజా పాలన ప్రగతి పాలన ప్రత్యేక గ్రామసభ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కుంరం భీంరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మానికి ఎంపీవో సాయిరామ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజా పాలన కార్యక్రమాల ప్రాధాన్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం గురించి వివ రించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై చర్చిం చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కేరమెరి తహసీల్దార్, ఎంఈవో ఆదే ప్రకాష్, ఏడీఎల్, సీడీపీఓ, గ్రామ స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శి అజ్మీరా వినోద్, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారులను సన్మానించిన సర్పంచులు



**నేరడిగొండ, జూన్ 06(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులను పలు గ్రామాల సర్పంచులు శనివారం ఘనంగా సన్మానించారు. ఇటీవల ఇంచార్జీ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన రమేష్, తహసీల్దార్ ఖలీలలతో పాటు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ( ఆర్ ఐ ) సాయిరాం, మమతలను సర్పంచుల బృందం కలిసి పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.. గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారా నికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేర్చడంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మండల ప్రగతికి, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. దీనికి అధికారులు సైతం సానుకూలంగా స్పందిస్తూ, మండల అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో నేరడిగొండ సర్పంచ్ సంఘ ప్రధాన కార్యదర్శి ఆడెపు శ్రీకాంత్, బుద్దికొండ సర్పంచ్ మహేందర్ రెడ్డి, పీచర సర్పంచ్ బైరి రాజేందర్, తేజాపూర్ సర్పంచ్ వసుంధర నవీన్, వాగ్దారి సర్పంచ్ విజయ్, బంధం రేగాడి సర్పంచ్ జీవన్, నాగమల్యాల్ సర్పంచ్ గోడం అమృత్, బోరిగాం సర్పంచ్ వినేష్‌తో పాటు పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## టవర్ ఉన్నా సిగ్నల్ లేదు.. జియోపై వినియోగదారుల ఆగ్రహం




**ఆసిఫాబాద్ జూన్ 6 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో జియో నెట్‌వర్క్ పూర్తిగా స్తంభించి పోయింది. గత వారం రోజులుగా సిగ్నల్స్ అందకపోవడంతో 'జియో' సేవలు 'జీరో' అయ్యాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాల్స్ మధ్యలో కట్ అవుతుండటం, మొబైల్ డేటా అసలే పని చేయకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యూపీఐ పేమెంట్లపై ఆధారపడిన వ్యాపారులు లావాదేవీలు నిలిచిపోయి నష్టపోతున్నారు. విద్యా ర్థుల ఆన్‌లైన్ తరగతులు మిస్ అవుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం లేక గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. "ప్రతి నెలా రూ. 300 పైగా రీఛార్జ్ చేస్తున్నాం. కానీ సిగ్నల్ మాత్రం జీరో. జియో టవర్ ఉండి కూడా ఎలాంటి ఉపయోగం లేదు" అని వాంకిడికి చెంది న నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. జియో యాజమాన్యం వెంటనే స్పందించి టవర్‌లోని సాంకేతిక లోపాన్ని సరిచేసి, నిరం తరాయంగా నెట్‌వర్క్ సేవలు అందించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

## సిర్పూర్(టి)లో అత్య వసర సేవల 108 అంబులెన్స్ లా తనిఖీ రికార్డుల పరిశీలన

**మెడికల్ స్టాక్ చెక్ చేసి కాల్ రాగానే వెంటనే బయలుదేరి ప్రథమ చికిత్స అందించి దగ్గర లో ఉన్న హాస్పిటల్ అడ్మిట్ చేయాలి**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సాహ్మాట్:**



**జూన్ 6, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండ లంలో ఉన్నటు వంటి 108 అత్యవసర సేవల అంబులెన్స్ లను అకస్మికంగా తనిఖీ చేసిన ఉమ్మడి అదిలాబా ద్ జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ సాహ్మాట్ రికార్డులను పరిశీలించారు. మెడికల్ స్టాక్ చెక్ చేసి కాల్ రాగానే వెంటనే బయలుదేరి ప్రథమ చికిత్స అందిస్తూ దగ్గర్లో ఉన్న హాస్పిటల్లో అడ్మిట్ చేయాలని సూచించారు. అనంతరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ల ప్రోగ్రాం మేనేజర్ సాహ్మాట్ మాట్లాడుతూ..ఈ అత్యవసర సేవలలో ఎటువంటి డివేషన్స్ కలిగిస్తే తగిన చర్యలు తీసుకుందామని సిబ్బంది కి తగిన సూచనలు చేశారు.అదేవిధంగా కాకజ్ నగర్ బేస్ లో ఉన్నటువంటి 108,102 అండ్ 1962 అంబులెన్స్ కూడా తనిఖీచేసి సిబ్బంది కి తగిన సూచన చేశారు. ఈ కార్యక్రమంలో 108 మెడికల్ టెక్నీషియన్, కిషోర్ పైలట్ చిరంజీవి తో పాటు 102, 1962, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామసభ లో గ్రామ పారిశుద్ధ కార్మికులకు సన్మానం



**కొమరం భీం జిల్లా ప్రతినిధి ( వాంకిడి ) జూన్ 06 ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పల్లెల్లో గల ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహించి ప్రజా చైతన్యానికి ప్రతీకగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలం దొడ్డి గూడ గ్రామపంచాయతీ గ్రామ సభలో ప్రజలకు చైతన్యం సమస్యల పరిష్కారం పై అవగాహన కార్యక్రమంలో గ్రామ పరిశుద్ధ కార్మికులకు జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్ వాంకిడి మండల తహసిల్దార్ ఎంపీడీవో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయితీ పారిశుద్ధ కార్మికుల సేవ గ్రామీణ ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసాగా వీరి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

## ఉచితంగా నైపుణ్య శిక్షణ

**హైదరాబాద్‌లో 3 నెలల కోర్సు.. వసతి, భోజనం, ఉద్యోగం ఫ్రీ**

**జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్‌తో కలెక్టర్ హరిత ఒప్పందం**



**ఆసిఫాబాద్ జూన్ 6 ప్రజా జ్యోతి** కొము రంభీం ఆసిఫా బాద్: జిల్లాలో ని నిరుద్యోగ యువతకు జిల్లా యంత్రా ంగం శుభవార్త చెప్పింది. జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సహకారంతో హైదరాబాద్‌లో 3 నెలల పాటు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ కె.హరిత ప్రకటించారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పించడంతో పాటు కోర్సు పూర్తయిన వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ కోర్సుల్లో శిక్షణ: డ్రైవాల్ ఫాల్స్ సీలింగ్, వెల్డింగ్ ఫ్యాబ్రికేషన్, ఆటోమొబైల్స్ టూవీలర్ రిపేర్, రిఫ్రిజిరేషన్ ఎయిర్ కండిషన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, ఎక్స్కవేటర్ ఆపరేటర్, గెస్ట్ సర్వీస్ అసోసియేట్. యువతులకు ప్రత్యేకంగా ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ కోర్సు. కావాల్సిన పత్రాలు: విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు జిరాక్స్ 3, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు.

**ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలి?**

జైనూర్, సిర్పూర్-యు, లింగాపూర్ మండలాల వారు: జూన్ 9న ఉ. 10:30 నుంచి మ. 1:00 వరకు జైనూర్ కె.ఆర్.కె. ఫంక్షన్ హాల్‌లో. కెరమెరి మండలం: జూన్ 9న మ. 2:00 నుంచి సా. 5:00 వరకు ఎంపీడీఓ కార్యాలయంలో. తిర్యాణి మండలం: జూన్ 10న ఉ. 10:30 నుంచి మ. 1:00 వరకు ఎంపీడీఓ కార్యాలయంలో. మార్కెట్ డిమాండ్‌కు తగ్గట్టు రూపొందించిన ఈ సువర్ణ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హరిత పిలుపునిచ్చారు

## "ఏక్ పేడ్ మాకే నామ్" కార్యక్రమంలో భాగంగా

సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు, వారి మాతృమూర్తి మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి, పిల్లలతో కలిసి హైదరాబాద్ లోని వారి నివాసంలో మొక్కలు నాటిన సిర్పూర్ (టి) శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు:



**జూన్ 6, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి (ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ రావు హైదరాబాద్‌లోని వారి నివాసం ఎదురుగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అట్టి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన "ఏక్ పేడ్ మాకే నామ్" నినాదం లో భాగంగా తన మాతృమూర్తి మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి, పిల్లలతో కలిసి మామిడి మొక్కను సిర్పూర్(టి) శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు నాటారు. ఈ సందర్భంగా సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు మాట్లాడు తూ.. ప్రతి వ్యక్తి తన తల్లి పేరిట ఈ వర్షాకాలం ప్రారంభం సందర్భంగా మొక్కలు నాటాలని, తద్వారా భూ మండలంపై ఉష్ణోగ్రతను తగ్గించకొని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు.

## జూన్ 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్ష సమావేశం





నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 6 ,( ప్రజాజ్యోతి ).ఈ నెల 20 నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయడానికి సంబంధించి ఈరోజు నిర్మల్ జిల్లా కోర్టు హాలులో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, హాజరై కోర్టు డ్యూటీ ఆఫీసర్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్‌లో పరిష్కరించదగిన కేసులను గుర్తించడం, రాజీ ద్వారా పరిష్కారం సాధించే అవకాశాలను పెంపొందించడం, పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. జూన్ 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ వివాదాలను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి , జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# నీట్--2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి



రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు



**మంచిర్యాల, 6, జూన్, జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో నీట్--2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. శనివారం హైదరాబాద్ నుంచి అదనపు డీజీపీ మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికా రులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీట్--2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు, వరి ధాన్యం కొనుగోలు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ అంశాలపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21న జరగనున్న నీట్--2026 పరీక్షకు 24 పట్టణాల్లో 208 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 72,956 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర--జిల్లా సమన్వయ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులపై తక్షణమే స్పందించి అవి వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం దృష్ట్యా పరీక్ష నిర్వహణకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రశ్నపత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, తనిఖీలు, బందోబస్తు వంటి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 4,488 కొనుగోలు కేంద్రాలను మూసివేయడం జరిగిందని తెలిపారు. 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాల్లో రూ.13,577 కోట్లు కనీస మద్దతు ధర జమ చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన ధాన్యం కొనుగోళ్లు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి మండల మహిళా సమాఖ్యకు ఒకటి చొప్పున మొత్తం 553 బస్సులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ బస్సులను జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళా సమాఖ్య సభ్యులకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. సభ విజయవంతానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, ఆర్టీసీ రీజినల్ మేనేజర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు అందజేయాల్సిన యూనిఫామ్‌లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. అదనపు డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు జరుగుతుందని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళా అభ్యర్థుల తనిఖీల సమయంలో మహిళా కానిస్టేబుళ్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు . జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో 1,204 మంది అభ్యర్థులు నీట్--2026 పరీక్షకు హాజరవుతారని, 5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని చెప్పారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, వర్షాల దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచామని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించనున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాశాఖాధికారి లలిత, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ తదితర అధికారులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న నేరడిగొండ హెల్త్ ఆఫీసర్, ఏఎన్ఎం



**నేరడిగొండ, జూన్ 06 (ప్రజాజ్యోతి):** మండలంలోని వాగ్దారి గ్రామానికి చెందిన రాథోడ్ హీరాబాయి (65) అనే వృద్ధురాలు కిడ్నీ వైఫల్యంతో బాధపడుతూ ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఆమెకు అత్యవసరంగా 'ఏ' పాజిటివ్ గ్రూప్ రక్తం అవసరమైంది. బాధితురాలి పరిస్థితిని గమనించిన నేరడిగొండ పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (హెచ్‌ఈఓ) పవార్ రవీందర్, ఏఎన్ఎం సంగీత ప్రత్యేక చొరవ తీసుకున్నారు. సమయస్ఫూర్తితో స్పందించి, సకాలంలో ఒక యూనిట్ రక్తాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా, ఆమె ఆరోగ్య పరిస్థితిని దగ్గరుండి పర్యవేక్షించారు. అత్యవసర సమయంలో స్పందించి మానవత్వాన్ని చాటుకున్న ఆరోగ్య సిబ్బందిని గ్రామస్థులు, బాధితురాలి కుటుంబ సభ్యులు అభినందించారు.

# పర్యావరణ రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకం శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్

రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచేలా ప్రకృతి అలవాట్లు పెంపొందించుకోవాలి ప్రకృతి మిత్ర వ్యవస్థాపకుడు గుండేటి యోగేశ్వర్





**మంచిర్యాల, 6, జూన్ (ప్రజాజ్యోతి):**రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించాలంటే ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రకృతి లేకుంటే మానవాళితో పాటు సమస్త జీవరాశుల మనుగడే ప్రశ్నార్థకమవుతుందని ఆయన అన్నారు. మంచిర్యాల నగరపాలక సంస్థ పరిధిలోని నస్పూర్--శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో ప్రకృతి మిత్ర పర్యావరణ సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ అవగాహన సదస్సు మరియు పర్యావరణ వారోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రకృతి మిత్ర ఉత్పత్తుల ప్రదర్శనలు, అవగాహన స్టాల్స్ సందర్శకులను ఆకట్టుకున్నాయి. జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ నేల, నీరు, వాయు కాలుష్యాల నుంచి ప్రకృతిని కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి జరుగుతున్నప్పటికీ పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో ఇప్పటివరకు సుమారు 22 లక్షల మొక్కలను నాటినట్లు పేర్కొన్నారు. చెట్ల పెంపకం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గడమే కాకుండా పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని చెప్పారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణహిత వస్తువులను ఉపయోగించాలని సూచించారు. ప్రకృతి మిత్ర సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను అభినందిస్తూ, సంస్థకు అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రకృతి మిత్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ ప్రభుత్వ "వాల్టా" అథారిటీ పర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ సింగరేణి ప్రాంత ప్రజలు, కార్మికులు పర్యావరణహిత అలవాట్లు అలవరుచుకుని రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ ప్రాంతంలో ఒకప్పుడు విస్తారమైన అడవులు ఉండటంవల్లే బొగ్గు నిల్వలు ఏర్పడ్డాయని, బొగ్గు గనుల ద్వారా ప్రాంతం అభివృద్ధి చెందిందని గుర్తుచేశారు. సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్న ప్పటికీ ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమన్నారు. బజారుకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా బట్ట సంచులు వినియోగించాలని, ప్రతి పుట్టినరోజు, శుభకార్యాల సందర్భంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. వేడుకల్లో గ్రీన్ గిఫ్ట్‌లను అందించడం, ప్లాస్టిక్ కవర్లు, డబ్బాల వినియోగాన్ని పూర్తిగా మానివేయడం, ఇంటింటా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం, చిన్న దూరాలకు సైకిళ్లను వినియోగించడం వంటి అలవాట్లు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి విపత్తులు పెరుగుతున్న నేపథ్యంలో చెట్ల పెంపకం ద్వారానే ఉష్ణోగ్రతలను తగ్గించగలమన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి గోగు సురేష్ కుమార్, జీఎంకు ఎస్ఓగా ఉన్న ఎన్. సత్యనారాయణ మానవాళికి అడవుల అవసరం, వాటి వల్ల కలిగే ప్రయోజనాలు, అడవుల నరికివేత వల్ల ఎదురయ్యే నష్టాలపై వివరించారు. ఈ సందర్భంగా ప్రకృతి మిత్ర ఆధ్వర్యంలో ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా తయారు చేసిన బట్ట సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే "ప్రకృతి విలపిస్తోంది" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో జీఎం మునిగంటి శ్రీనివాస్, ప్రకృతి మిత్ర సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. గుండేటి యోగేశ్వర్ పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను గ్రీన్ గిఫ్ట్‌లు, నూలుతో తయారుచేసిన శాలువాలు, మట్టి పాత్రలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ విభాగ హెచ్‌వోడీ హనుమాన్ గౌడ్, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు భాస్కర్ల రాజేష్, పీసీబీ జిల్లా అధికారి వీరేశం, విశ్రాంత అటవీ అధికారి కె. మల్లయ్య, కొండు జనార్ధన్, అల్లాడి శ్రీనివాస్ తదితరులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై మాట్లాడారు. అలాగే బి. రాజశేఖర్, ఎం. శరత్ చంద్ర, ఈ. వంశీ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్, అయ్యప్ప ఓవెన్ బాక్స్ కిరణ్, రజిత, యాదగిరి, మంజుల తదితరులు ఏర్పాటు చేసిన ప్రకృతి మిత్ర ఉత్పత్తుల స్టాల్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. సింగరేణి కార్మికులు, మహిళలు, యువత, ప్రకృతి మిత్ర సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూన్ 12 నుండి యధావిధిగా అన్నదాన కార్యక్రమం ప్రారంభం


నిరుపేదలకు ఒక పూట అన్నం పెట్టడమే నా జన్మ ధన్యమని భావిస్తున్నా

అన్నదానం కొనసాగించ డం వల్ల సంతృప్తి లభి స్తుంది ఆకలితో ఉన్న వారికి భోజనం అందించి ఆకలి తీర్చడం పరమోద్దే శంగా భావిస్తున్నా:

అన్నదానమే మహా ప్రసాదం అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది:

ప్రజలదీవెనలు ఆశీర్వాదా లు నాకు ఎంతో సంతృప్తి నిస్తాయి,, ప్రజల నుండి వచ్చిన ఆదరణ నన్ను మరింత సేవా భావంతో ముందుకు నడిపిస్తు న్నాయి:

సిర్పూర్ (టి) మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప:




**జూన్ 6, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ మండలం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న కోనేరు కోనప్ప అన్నదాన సత్రంలో జూన్ 12 నుండి యధావిధిగా అన్నదాన కార్యక్రమం తిరిగి ప్రారంభించడం జరుగుతుందని సిర్పూర్ (టి) మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. అనంతరం సిర్పూర్(టి) మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ.. నిరుపేదలకు ఒక పూట అన్నం పెట్టడమే నా జన్మ ధన్యంమని భావిస్తున్నా నని అన్నారు. అన్నదానం కొనసాగించడం వల్ల సంతృప్తి లభిస్తుందని అన్నారు. ఆకలితో ఉన్నవారికి భోజనం వడ్డించి ఆకలి తీర్చడం తీర్చడమే పరమోద్దేశం గా భావిస్తున్నానని అన్నారు.అన్నదానమే మహా ప్రసాదం అని అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని అన్నారు. అన్నదానం చేయడం వల్ల నిరుపేద ప్రజల దీవెనలు ఆశీర్వాదాలు నాకు ఎంతో సంతృప్తినిస్తున్నాయని అన్నారు. ప్రజల నుండి వచ్చిన ఆదరణ నన్ను మరింత సేవా భావంతో ముందుకు నడిపిస్తున్నా యని సిర్పూర్(టి)మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు.అన్నదానం కొనసాగించడం వల్ల నాకు ఆత్మసంతృప్తి లభిస్తోంది. ఆకలితో ఉన్న వారికి భోజనం అందించి వారి ముఖాల్లో ఆనందాన్ని చూడడం కంటే గొప్ప ఆనందం మరొకటి లేదు. ప్రజాసేవే పరమోద్దేశంగా భావిస్తూ ఈ కార్యక్రమాన్ని మరింత అంకితభావంతో కొనసాగిస్తానని కోనప్ప అన్నారు. ప్రజలందరూ ఈ సేవా కార్యక్రమానికి సహకరించి తమ ఆశీర్వా దాలను అందించాలని సిర్పూర్ (టి)మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కోరారు.

# ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కటకం సత్యనారాయణ



**ఖానాపూర్ జూన్ 6 (ప్రజాజ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా కటకం సత్యనారాయణ శనివారం సాయంత్రం పదవి బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పనిచేస్తున్న సిఐ.సి హెచ్ అజయ్ కుమార్ బదిలీ కాగా ఆయన స్థానంలో ఆసిఫాబాద్ జిల్లా నుండి సత్యనారాయణ ఖానాపూర్ కు విచ్చేశారు.

# 17 రోజులుగా కార్మికు లు దీక్షలు చేస్తున్నప్ప టికీ ఎమ్మెల్సీ దండే విటల్, సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు

## పట్టించుకోకపోవడం దారుణం ప్రజా ప్రతి నిధులు, యజమాన్యం అవలంబిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం

## నిరావధిక దీక్షలు చేస్తున్న కార్మికులకు తక్షణమే న్యాయం చేయాలి:

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్:



**జూన్ 6, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి (ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ పేపర్ మిల్లు ప్రధాన గేటు వద్ద పేపర్ మిల్ కార్మికులు గత 17 రోజులుగా నిరావధిక దీక్ష చేస్తున్న సిర్పూర్ పేపర్ మిల్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక ప్రజా ప్రతినిధులు, పేపర్ మిల్లు యాజమాన్యం అవలంబిస్తున్న తీరును బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఏ ఒక్క రాజకీయ నాయకుడు, ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ దండే విఠల్ గానీ, బీజేపీ ఎమ్మెల్యే పల్వాయి హరీష్ బాబు గానీ పట్టించుకోక పోవడం దారుణమని అన్నారు.ఇటీవల ఆసిఫాబాద్ జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పేపర్ మిల్ కార్మికుల సమస్యపై మాట్లాడకుండా దాటవేసి వెళ్లిపోయారని ఇది హాస్యస్పదమని అన్నారు. తమ గోడు వెళ్లబోసుకు నేందుకు వచ్చిన తెలంగాణ బిడ్డలైన కార్మికులను పోలీసుల చేత కొట్టించి లారీల్లో ఎక్కించి తీసుకెళ్లడం అత్యంత బాధాకరమని అన్నారు.ఇక్కడి సమస్య లపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి,రీజినల్, డెప్యూటీ, అదేవిధంగా స్టేట్ లేబర్ కమిషనర్లు ఎందుకు మౌనంగా ఉన్నారని దుయ్య బట్టారు.? రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి వెంటనే సిర్పూర్ పేపర్ మిల్లులో కార్మికుల గుర్తింపు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.మంత్రి శ్రీధర్ బాబు చొరవ తీసుకొని కార్మికులకు జరుగుతున్న అన్యాయా న్ని అడ్డుకోవాలి కోరారు.దేవాపూర్ ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీలో, సింగరేణి ప్రాంతాల్లో కార్మిక సంఘాల ఎన్నికలు జరుగుతున్నప్పుడు, సిర్పూర్ పేపర్ మిల్లులో ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు? గుర్తిం పు పొందిన యూనియన్ వస్తే,యాజమాన్యం చేస్తున్న అక్రమాలు, దుర్మార్గాలు బయటపడతాయనే భయంతోనే యజమా న్యం ఎన్నికలను అడ్డు కుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తర ప్రదేశ్,ఛత్తీస్‌గఢ్,జార్ఖండ్ వంటి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారికి లక్షల్లో జీతాలు ఇస్తూ, స్థానిక తెలంగాణ భూమి పుత్రులకు మాత్రం కనీస వేతనాలు కూడా ఇవ్వ కుండా యాజమాన్యం అణిచివేస్తోందని ఇది కార్మికుల హక్కును కాలరాయడమేనని అన్నారు.యాజమాన్యం అర్ధరాత్రి దొంగల్లాగా విష వాయువులను, కలుషిత నీటిని వదులుతూ పర్యా వరణాన్ని నాశనంచేస్తోంది దీనివల్ల స్థానికులకు కిడ్నీ, శ్వాసకోశ, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయి.కార్మికులు ఉండే చిన్నపాటి ఇళ్లను కూలగొట్టడమే కాకుండా, కనీసం రామాలయం, దుర్గామాత, గాయత్రీ మాత వంటి దేవాలయా లను సైతం వదలకుండా కూల్చివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.2018లో కేసీఆర్, కేటీఆర్ ముందుచూపు,శ్రమ వల్ల నే మూతపడిన సిర్పూర్ పేపర్ మిల్లు తిరిగితెరుచు కుందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. భారత రాష్ట్ర సమితి ఎల్లప్పుడూ కార్మికుల పక్షానే ఉంటుందని, వెంటనే సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిపించి,కార్మి కులకు న్యాయం చేయాల ని డిమాండ్ చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, బీజేపీ ప్రజాప్రతినిధుల మిలాకత్ వల్లే కార్మికుల కు ఈ దుస్థితి దాపురించిందని మండిపడ్డారు.పత్రికా సమావేశంలో సిర్పూర్ పేపర్ మిల్స్ ఎంప్లాయిస్ ప్రొటెక్ట్ యూనియన్ రిజిస్ట్రేషన్ నెంబర్ ఈ -23 81అధ్యక్షులు కొంగ సత్యనారాయణ కార్య నిర్వాహక అధ్యక్షులు గోలేం వెంకటేశం పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేస్తున్నాం



జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 6 (ప్రజా జ్యోతి)**రుతుపవనాలు మరో రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లా లో మిగిలి ఉన్న ధాన్యం కొను గోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శనివా రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కా ర్యదర్శి కె. రామకృష్ణారావు హైదరాబాద్ నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ఈ నెల 9న నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం, అలాగే నీట్ పరీక్ష ని ర్వాహణ ఏర్పాట్లపై కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫ రెన్స్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పురోగతిని వివరించిన కలెక్టర్, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలె త్తకుండా కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేం దుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలి పారు.జూన్ 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించను న్న మండల మహిళా సమా ఖ్యలకు ఆర్టీసీ బస్సుల పం పిణీ కార్యక్రమానికి జిల్లా నుంచి లబ్ధిదారులను తరలించే దుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఆర్ ఎస్ చిత్రు, ఏఎస్పీ మౌని క, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా






నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 6 ,( ప్రజాజ్యోతి).ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణ పై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి అధికారులకు ఎస్ఐఆర్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పై సంబంధిత అధికారులు అందరికీ పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లకు తావు ఉండరాదని చెప్పారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను మొత్తం పారదర్శకంగా నిర్వహించి, నిజమైన ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడు తూ, మిగిలి ఉన్న వారి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సోనాల మండలంలో బడిబాట కార్యక్రమం



**సోనాల, జూన్ 06 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండలంలోని గుర్రాల తాండ గ్రామంలో, విద్యా సంవత్సరం ప్రారంభం కానుం డడంతో బడిబాట కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభించారు. ఐదేళ్ళ నిండిన ప్రతి బిడ్డను బడిలో చేర్పించడమే లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. బడిబాటలో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింటికి వెళుతూ పిల్లల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలే ఉత్తమం అని, అర్హులైన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి, ఈ బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీపక్, ఉపాధ్యాయిని గీతావాణి, గ్రామ సర్పంచ్ కటారే దినేష్, డిసిసి కార్యదర్శి హరి సింగ్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీ కొనడం తో వ్యక్తికి గాయాలు



**సారంగాపూర్, జూన్ 06,ప్రజా జ్యోతి** బీరవెల్లి గ్రామానికి చెందిన షైక్ మౌలాన వయస్సు :50సం గల వ్యక్తి తన ఎూా ఊా ద్విచక్ర వాహనం పైన ఇంటి నుండి బీరవెల్లి బస్టాండ్ వైపు వెళ్తుండగా నిర్మల్ డిపో కి చెందిన ఆర్టీసీ బస్సు ఢీ కొనడం వల్లన మౌలాన కి కాళ్లకు, నడుము భాగంలో గాయాలైనవి. బాధితుడిని 108 అంబులెన్సు ద్వారా నిర్మల్ జనరల్ ఆసుపత్రి లో చేర్పించరు. ఆర్టీసీ డ్రైవర్ జాదవ్ లక్ష్మణ్ పైన కేసు నమోదు చేశామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# ఇద్దరు రైతుల వ్యవసాయ పరికరాలు తగల బెట్టిన దుండగులు

కన్నీరు పెట్టుకున్న రైతులు

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 6 (ప్రజా జ్యోతి)**వ్యక్తిగత కక్షలతో ఓ ఇద్దరి పేద రైతుల వ్యవసాయ పరి క రాలను దుండగులు తగల బెట్టారు. సిరికొండకు చెందిన ఓ ఇద్దరు పేద రైతులు వ్యవసాయా నికి ఉపయోగించే పరికరాలు తమ వ్యవసాయ క్షేత్రంలోని నిల్వ ఉంచారు. ఇది గమనిం చిన కొందరు దుండగులు గు ట్టుచప్పుడు కాకుండా రాత్రి సమయంలో పూర్తి గా నిప్పు పెట్టి పారిపోయారు. దీంతో ఆ వ్యవసాయ సామాగ్రిలన్నీ కా ళీ బూడిద అయ్యాయి. వేలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన వ్యవసాయ సామాగ్రిలు పూర్తిగా ఖాళీ బూ డిద కావడం వల్ల ఆపేద రై తులు కన్నీరు మున్నీరయ్యారు. సంబంధిత బాధిత రైతుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా సిరికొండ గ్రామానికి చెందిన రైతు గొర్ల రాజన్న సిరికొండ గ్రామ సమీపంలోని సోన్ పల్లి గ్రామ శివారం పరిధిలో ఉన్న 46/5 సర్వే నంబర్ లోని 5 ఎకరాల వ్యవ సాయ భూమిలో వ్యవసాయం చేసు కుంటూ ఇటీవలే ఒక చిన్న షెడ్డు వేసి అందులో తన వ్యవసాయ సామాగ్రిని దాచుకున్నారు. దాదాపు 150 ప్లాస్టిక్ పైపులు, 30 నౌ జల్ లు, 4 బిందెలు ఒక పిచి కారి మందు డబ్బా, ఎలక్ట్రికల్ స్టా ర్టర్, 2 పాలిథిన్ పారీలు తదితర సామాగ్రిని ఒక చోట చేర్చి దాచుకున్నారు. దాదాపు వీటి విలువ రూ 3 లక్షలకు పైగా ఉంటుం దని అంచనా వేస్తు న్నారు. ఇదే విధంగా తన త మ్ముడి బార్య గొర్ల సుగుణకు చెందిన 46/1 సర్వే నంబర్ లోని దాదాపు 4 ఎకరాల వ్య వసాయ భూమిలో ఒక చెట్టు కింద షెడ్డు వేసుకొని ఇలాగే ఆమె కూడా తన వ్యవసాయ సామాగ్రిని దాచి పెట్టారు. వీటి విలువ దాదాపు రూ 3 లక్షల కు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే శుక్రవా రం రాత్రి కొందరు గుర్తు తెలి యని వ్యక్తులు వాటికి నిప్పు పెట్టారు. ఈ వ్యవసాయ క్షే త్రాలను కౌలుకు తీసుకున్న షే క్ హమీద్ అనే రైతు రాత్రి 9. 30 గంటలకు అందులో వ్యవ సాయ పనులు ట్రాక్టర్ తోదు న్నటానికి వెళ్లిన క్రమంలో ఆసామాగ్రిలు పూర్తిగా ఖాళీ బూ డిద అయ్యాయి. పెద్ద ఎత్తున చింత చెట్టు కింద మంటలుక



నిపించడంతో అక్కడికి వెళ్లి చూడగా దాచిన 150. పైపులు అలాగే 30 నౌ జల్లు, ఒక పిచికారి డబ్బా, సామాగ్రి పై కప్పిన రెండు పారీ లు కాళీ బూడిద అయ్యాయి. ఈ విష యాన్ని వెంటనే హమీద్ ఆ భూ యజమాని గొర్ల రాజన్నకు ఫోన్ ద్వారా సమాచారం అందించా డు. వెంటనే యజ మాని కుమారులు రాజు, సతీ ష్ ఇద్దరు అక్కడికి చేరుకుని వాటిని చూసి కన్నీరు పెట్టుకు న్నారు. శనివారం ఆభూమి యజమా ని గొర్ల రాజన్న ఈ విషయాన్ని గ్రామ పెద్దలకు చెప్పడంతో గ్రామ పెద్దలు వెళ్లి చూడగా సామాగ్రిలు అన్ని కాలి బూడిద అయ్యాయి. గొర్ల రాజన్న తమ్ముడి కొడుకు గొర్ల చిన్న రాజు వారి చేనులో వెళ్లి చూడగా అక్కడ కూడా వారి పైపులు కూడా కాలి బూడిద అయి ఉండటం చూసిన రాజు అక్కడే కన్నీరు పెట్టుకున్నా రు. బాధిత రైతులు శని వారం సిరికొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. ఇది కావాలని కొందరు దుండగులు తమపై కక్షతో నిప్పు పెట్టారని పలువురు భావిస్తున్నారు. ఇది శత్రువుల పని అయి ఉం టుందని అను మానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎస్సై విక్రం, తహ సిల్దా ర్ తుకారాంలు సంఘటన స్థలానికి చేరుకుని పరి శీలించారు. త్వర లోనే నింది తులను పట్టుకుంటామని ఈ సందర్భంగా బాధిత రైతుల కు భరోసా ఇచ్చారు. బాధితులకు తగిన న్యాయం చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించా లని, బాదిత రైతులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు.

## గిరిజన చిన్నారులకు టెట్రా ప్యాక్ అండ

రీసైకిల్ చేసిన ప్యాకింగ్ సామ గ్రితో ఆధునిక ఫర్నిచర్ పంపిణీ

ధరమడుగు అంగన్‌వాడీ కేంద్రంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా అందజేత

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 6 (ప్రజా జ్యోతి)** మారుమూల గిరిజన ప్రాంతా ల్లోని చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పిం చేందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినంద నీయమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గుడిహత్నూర్ మండలం ధరమడుగు అంగ న్ వాడీ కేంద్రంలో శనివారం టెట్రాప్యాక్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ ఆర్) కార్యక్రమంలో భాగంగా అత్యాధునిక ఫర్నిచర్‌ను కలె క్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్యాకింగ్ కోసం వినియోగించే టెట్రాప్యాక్ వ్యర్థాలను పునర్విని యోగం చేసి, పర్యావరణహిత పద్ధతిలో తయారు చేసిన కుర్చీలు, టేబుళ్లను అంగన్‌వాడీ కేంద్రానికి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున ఉన్న గిరిజన చిన్నారుల అభివృద్ధికి అంతర్జాతీయ సంస్థలు సహకరించ డం సంతోష కరమన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్యాకింగ్ వ్య ర్థాలను రీసైకిల్ చేసి, పిల్లలకు ఉపయోగపడే పటిష్టమైన ఫర్నిచర్‌గా మార్చడం వినూత్న కార్యక్రమమని కొనియాడారు. పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను మేళ వించిన టెట్రాప్యాక్ సంస్థ చర్య ఇతర సంస్థలకు ఆదర్శంగా నిలుస్తుందన్నా రు. విజయ డెయిరీ యాజమాన్యం, టెట్రాప్యాక్ సంస్థ కలిసి చేప ట్టిన ఈ కార్యక్రమం ద్వారా గిరిజన ప్రాంతాల చిన్నారు లకు మెరు గైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు ఆనందంగా నేర్చుకునే వాతావరణం ఏర్పడేందుకు ఇలాంటి కార్యక్ర మాలు దోహదపడతాయని



పేర్కొన్నారు. జిల్లాలోని ఇతర మారుమూల అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా ఇలాంటి సదుపాయాలు విస్తరించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ప్యాకింగ్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన టెట్రాప్యాక్ సంస్థ వ్యాపార కార్యకలాపాలతో పాటు సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తూ, పునర్వినియోగ సామాగ్రితో ప్రజోపయోగ వస్తువులను తయారు చేయడం విశేషమ ని అధికారు లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, సామా జిక సేవలను సమన్వయం చే సిన ఈ కార్యక్రమంపై గ్రామ స్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ ఛైర్మన్ అమిత్ రెడ్డి, ఎండీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని పలు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రా ల్లో ఇలాంటి సామాజిక బాధ్యత కార్యక్రమాలు చేపడుతు న్నామని తెలిపారు. టెట్రా ప్యాక్ సంస్థ సహకారంతో మ రిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ జనరల్ మేనేజర్ మధు సూదన్‌రావు, డీడీ శ్రీనివాస్, శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, మాధవి, సీతాబాయి, నరేందర్, రుషారెడ్డి, శ్రవణి, సతీష్, గ్రామస్తులు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రాల తాండ లో గ్రామసభ



**సోనాల, జూన్ 06 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండలంలోని గుర్రాల తండా గ్రామంలో సర్పంచ్ కటారే దినేష్ అధ్యక్షతన, శనివారం గ్రామసభ నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ సభలో ప్రత్యేక అధికారి ప్రేమ్ నివాస్ మాట్లాడుతూ, గ్రామంలో వర్షాకాలం ప్రారంభ నేపథ్యంలో సురక్షితమైన నీటిని తాగుతూ, సీజనల్ వ్యాధుల నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించడం జరిగింది. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ, పచ్చదనం పరిశుభ్రతకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఉత్తమ గ్రామ పంచాయతీగా నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటారే దినేష్, స్పెషల్ ఆఫీసర్ ప్రేమ్ నివాస్, ఆర్ ఐ శ్యాంసుందర్, డి సి సి కార్యదర్శి హరి సింగ్, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు మరియు వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నకిలీ పత్రాలతో భూమోసం

**రూ.14.45 లక్షల మోసం, నిం ది తుడి పై మావల పోలీస్ స్టే షన్ లో కేసు నమోదు**

**నిందితునిచే బాధింపబడ్డ బాధితులు నిర్భయంగా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చు**

**మావల సీఐ బి.డి. ప్రేమ్ కుమార్**




**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 6 (ప్రజా జ్యోతి)**ధరావత్ ప్రవీణ్ నాయక్ (38) ఌ/శీ మ్యాంగా, మల్లంగి గ్రామం, నార్నూరు మండలంతప్పుడు పత్రాలతో మోసం చేసి 14లక్షల రూపాయల ను కాజేసి బాధితున్ని మోసం చేసిన ఘటనలో కేసు నమోదు చేసినట్లు మావల ఎస్ హె చ్ ఓ బి డి ప్రేమ్ కుమార్ తెలిపారు. ఆదిలాబాద్‌కు చెందిన పాట్కూరి సత్యనారాయణ అనే వ్యక్తిని 2022 సంవత్స రంలో మావల జాతీయ రహ దారి పక్కన ఖాళీ స్థలం అధిక ధరకు కలదు. అట్టి భూమి త క్కువ ధరకు వస్తుంది తొందర గా మన ఇద్దరిపై రిజిస్ట్రేషన్ చేసుకుందామని బాధితున్ని నమ్మించి బ్యాంకు ఖాతాల ద్వారా రూ.14,45,000లు తీ సుకొని, రిజిస్ట్రేషన్ ఆఫీసులో నకిలీ పత్రాలతో నకిలీ డా క్యు మెంట్ చేసిలేని భూమిని ఉన్నట్టు కల్పించి మోసానికి పాల్ప డినట్లు శనివారం ఫిర్యాదు చేయగా. మావల పోలీస్ స్టేషన్లో నిందితుడిపై కేసు న మోదు చేసినట్లు సీఐ ప్రేమ్ కుమార్ తెలి పారు. వెంటనే దర్యాప్తు ప్రారంభించడం జరి గిందని తెలిపారు. ప్రజలు ఆర్థిక లావాదేవీలు నిర్వహించే సమయంలో పూర్తి వివరాలు తెలుసుకొని జాగ్రత్తగా వ్యవ హరించాలని, మోసపూరిత ఘటనలు జరిగితే వెంటనే పోలీసులను సంప్రదించాలని మావల సీఐ బి.డి. ప్రేమ్ కుమార్ సూచించారు. ముఖ్యంగా ఇలాంటి నిందితులచే బాధింపబడిన బాధితులు నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని పోలీసులు అన్ని విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చారు.

## సైబర్ నేరాల నివారణ అవగాహనతోనే సాధ్యం

**సైబర్ నేరగాళ్లు. మోసగిస్తున్న తీరూ తెలుసుకుంటూ, అవ గాహనతో, అప్రమత్తంగా ఉండాలి**

**సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 కి సంప్రదించాలి**

**ఏపీకే ఫైల్స్, ఏఐ వీడియో మె సేజెస్, జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రా డ్, ఈ కామర్స్ ఫ్రాడ్, కస్టమ ర్ కేర్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ఇలాంటివి చాలామనీ లో ఉన్న సైబర్ నేరాలు**

**ఈవారం సైబర్ క్రైమ్ లో 13 ఫిర్యాదులు నమోదు**

**ఆర్థిక నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనది**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 6 (ప్రజా జ్యోతి)** సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన, అప్రమత్తం తప్పని సరిగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. శనివారం పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రజలు ఆర్థిక సైబర్ నేరాలకు మోసపోయిన వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లే దా జాతీయ సైబర్ క్రైమ్ వె బ్సైట్ లో ఫిర్యాదులను న మోదు చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనదని మోసపోయి న వెంటనే గ్రహించి ఫిర్యాదు చేసిన యెడల, మోసపోయిన డబ్బు ఎక్కువ శాతం తిరిగి వచ్చే అవకాశాలు ఉన్నాయ ని తెలిపారు. సైబర్ నేరగాళు ప్రస్తుత సమాజంలో ఏపీకే ఫై ల్స్ ద్వారా మొబైల్ హ్యాకింగ్ పాల్ప డుతూ, ద్వారా మోసం చేస్తున్న తీరు ప్రబలిందని వా టి పట్ల అప్రమత్తతో వ్యవహ రించాలని సూచించారు. అదే విధంగా సైబర్ నెరగాళ్లు ఐపి ఓ ద్వారా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ చేస్తుంటారని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా మని,ఫీజులు చెల్లించాలంటూ మోసం చేస్తుంటారని తెలిపారు. తక్కువ సమ యంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని స్టాక్ మార్కెట్లో థర్డ్ పార్టీ అప్లికేషన్ల ద్వారా ఇన్వె స్ట్మెంట్ చేసి మోసం చేస్తుం టారని. ఆన్లైన్ లో నకిలీ కస్టమర్ కేర్ నెంబర్లను ఉంచి వాటి ద్వారా మోసం చేసే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. అ త్యవసర సమయంలో ఎలాం టి పత్రాలు లేకుండా తక్కువ రుసు ముతో ఎక్కువ డబ్బును లోన్ ద్వారా అందిస్తామంటూ నమ్మ బలికి మోసం చేసే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. ఈవా రం సైబర్ క్రైమ్‌లో 13 ఫిర్యాదులు అందాయని తెలియజేశారు.

**జిల్లాలో నమోదైన పలు కేసుల వివరాలు**

ఆదిలాబాద్ టు టౌన్ పరిధిలోని ఒకరికి బిజినెస్ ఇన్వె స్ట్మెంట్ ఇన్‌స్టాగ్రామ్‌లో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చుని న మ్మబలికి, టెలిగ్రామ్ ద్వారా మెసేజ్ చేసి నమ్మించి 4000 రూపాయలను తస్కరించడం జరిగింది. ఇంద్రవెల్లి కి చెందిన ఒక బాధితునికి ముద్ర లోన్ లభించింది అంటూ లోన్ అప్రూవల్ కావడానికి ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలని నిందితుని వద్దనుండి దాదాపు 42 వేల రూపాయలను మోసం చేయ డం జరిగింది. ఇంద్రవెల్లి చెంది న ఒక వ్యక్తికి జమ చేసిన డబ్బుకు రెట్టింపు లాభం అం టూ ఫోన్ ద్వారా తీయటి మాటలు చెప్పి నమ్మబలికి బాధి తుని వద్ద నుండి 16,000 ను తస్కరించడం జరిగింది సైబర్ నేరగాళ్లు. ఆదిలాబాద్ వన్ టౌన్ లోని ఒక వ్యక్తికి టెలిగ్రా మ్ ద్వారా పార్ట్ టైం జాబ్ అంటూ టాస్కుల మీద టాస్కులు తెలియజేస్తూ బాధితుని వద్ద నుండి 47 వేల రూపాయలను ఆన్లైన్ ద్వారా వారి ప్రైవే టు వెబ్సైట్ అకౌంట్ లోవే యించుకొని మోసం చేశారు. తెలియని ఏపీకే ఫైల్ వాట్సా ప్ గ్రూపు లో ఇన్స్టాల్ చేయ డం వల్ల బాధితుని మొబైల్ ఫోన్ హ్యాకింగ్ గురై అతని బ్యాంకు కార్డు ద్వారా ఓటిపి తస్కరించి ఐదు వేల రూపా యలను మోసం చేయడం జరిగింది.ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని ఎలాంటి సమస్యలున్న జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ లో ఫిర్యాదులను నమోదు చేయాలని తెలిపారు.

# పారదర్శకంగా మావల, కేఆర్కే కాలనీల్లో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపు





**46 అభ్యంతరాల పరిష్కారం**

**అపోహలు, వదంతులు న మ్మొద్దు**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 6 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మావల, కేఆర్కే కాలనీల్లో రెం డు పడక గదుల ఇళ్ల (2బి ఎ చ్ కె) కేటాయింపు ప్రక్రియ అ త్యంత పారదర్శకంగా పూర్త యిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శనివారం కలెక్ట రేట్ లోని తన ఛాంబర్ లో డ బుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయిం పు ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ రెండు విడత ల్లో లక్కీ డ్రా ద్వారా నిర్వహిం చిన మావల, కేఆర్కే కాలనీల్లోని 932 ఇళ్లను ఆన్లైన్ విధా నం ద్వారా లబ్ధిదారులకు విజయవంతంగా కేటాయించడం చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 982 ఇళ్లకు గా నూ 932 ఇళ్ల కేటాయింపు పూర్తయిందని తెలిపారు. ఇం దులో కేఆర్కే కాలనీలో 753 ఇళ్లను, మావల గ్రామంలో 179 ఇళ్లను కేటాయించామని, మావలలో 174 ఇళ్లను సాధారణ లబ్ధిదారులకు, 5 ఇళ్లను ప్రస్తుతం అక్కడే నివాసముంటున్న వికలాంగులకు కేటాయించి కొనసాగించ డం జరుగుతుందని వివరించారు.మొదటి విడతలో భాగంగా గత ప్రభుత్వ హయాంలో నిర్వ హించిన లక్కీడ్రాలో 720 మంది లబ్ధి దారులు ఎంపిక కాగా, పునర్విచారణ అనంతరం 12 3 మందిని అనర్హులుగా గుర్తిం చి, 597 మంది లబ్ధిదారుల ను పరిగణనలోకి తీసుకోవ డం జరిగిందని తెలిపారు. రెండో విడతగా మే 16వ తేదీ న మున్సిపల్ కౌన్సిలర్ల సమ క్షంలో నిర్వహించిన లక్కీ డ్రా ద్వారా మరో 337 మంది లబ్ధి దారులను, గ్రీవెన్స్ ద్వారా వ చ్చిన అర్హులైన మరో 6 గురిని ఈ జాబితాలో చేర్చి 343 మందిని పరిగణలోకి తీసుకో వడం జరిగిందని తెలిపారు. మే 18వ తేదీన ప్రాథమిక డ్రా ఫ్ట్ లిస్ట్‌ను ప్రచురించగా, ప్రజల నుండి వచ్చిన 46 అభ్యం తరాలను అధికారులు క్షుణ్ణంగా, నిష్పక్షపాతంగా విచారించి పరిష్కరించిన తర్వాతే జూన్ 2వ తేదీన తుది జాబి తాను విడుదల చేశామని తె లిపారు. ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయని, డబ్బులు డిమాండ్ చేశారంటూ సోషల్ మీడియా, మీడియా వేదికల్లో వస్తున్న ఆరోపణల పై పూర్తి విచారణ చేపట్టామని, లబ్ధిదారుల నుండి డబ్బులు ఆశించారనడానికి గానీ, లేదా డబ్బులు ఇవ్వనందుకే పేర్లు తొలగించారనడానికి గానీ ఎలాంటి ఆధారాలు లేవని పూర్తిగా అవాస్తవమని తెలి యజేస్తూ ఖండించారు. ఇప్ప టివరకు ఎవ్వరూ తగిన సా క్ష్యాలతో ఫిర్యాదు చేయలేద ని, విచారణలో ఈ ఆరోపణ లన్నీ కేవలం ఆధారాలు లేని వదంతులు గానే తేలాయని, ఎవరైనా అక్రమాలకు పాల్ప డినట్లు రుజువైతే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. అర్హులైన లబ్ధిదారులందరికీ త్వరలోనే జిల్లా ఇంచారి మంత్రి సమక్షంలో ఇళ్లను పూర్తి స్థాయిలో అ ప్పగిం చడం జరుగుతుందని ఈ ప్రకటన ద్వారా కలెక్టర్ తెలియజేశారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 6 (ప్రజా జ్యోతి)** జిల్లాలో ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ను అ త్యంత ప్రాధాన్యతతో, బాధ్య తాయుతంగా నిర్వహించి వి జయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారుల ను ఆదేశించారు. శనివారం స్థానిక ఎస్టీయూ భవన్‌లో నిర్వహించిన ఓటరు ప్రత్యేక స వరణ అవగాహనా సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించి అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో, బాధ్యతాయు తంగా నిర్వహించాలన్నారు. గత 2002 సంవత్సరం తర్వాత దాదాపు 22 ఏళ్లకు ఈత రహా ఓటరు సవరణ ప్రక్రియ మళ్లీ జరు గుతోందని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహిం చేది లేదని స్పష్టం చేశారు.సంబంధిత అధికారులు సమన్వ యంతో మొదటి ప్రాధా న్యతతో పూర్తి చేయాలనీ సూచించారు. జూన్ 24 లోగా మావల, అర్బన్ ప్రాంతాలలో మ్యాపింగ్ శాతాన్ని 70 నుండి 75 శాతానికి పెంచాలని ఆదేశించారు. ఆ తర్వాత జూన్ 25 నుండి జూలై 24 వరకు ఎస్. ఐ.ఆర్, ఎన్యుమరేషన్ ప్రక్రి య కొనసాగుతుందని, బీఎ ల్ఓలు ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి సేకరించాలని వివరించారు. పూర్తి చేసిన వివరాలతో జూలై 31న డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ ప్రచురించబడుతుందని, ఈ సవరణ కేవలం అబ్సెంటీ, షిఫ్ట్, డెత్, డబుల్ ఓటర్ల తొలగింపు కోసమేనని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా 1987 కంటే ముందు జన్మించి న వారు, ఆ తర్వాత జన్మించిన వారి వయస్సు ఆధారంగా నిర్ణీత 12 రకాల ధ్రువీకరణ ప త్రాలను సేకరించాల్సి ఉం టుందని తెలిపారు. ఆధార్ కా ర్డును కేవలం గుర్తింపు కోసమే పరిగణించాలని, పుట్టిన తేదీ నిర్ధారణకు ఇతర పత్రాలు త ప్పనిసరని పేర్కొన్నారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు ఫారమ్-6, ఫారమ్-8 ల ద్వారా డిక్లరేషన్‌తో కూడిన క్లెయిములను స్వీకరిస్తారని, అక్టోబర్ 1, 2026 నాటికి అర్హత తేదీగా పరిగణించి, అదే రోజున తుది ఓటరు జాబితాను ప్ర చురిస్తామని ప్రకటించారు. డోర్ లాక్ ఉన్న ఇళ్లను కనీసం మూడు సార్లు సందర్శించాలని, రాజకీయ పార్టీలు కేటా యించిన బీ ఎల్ ఏలతో స మన్వయం చేసుకోవాలని సూచించారు. బీఎల్ఓలు, సూపర్వైజర్లకు ఎన్యుమరేష న్ ఫారాలు నింపడం, ఓటర్ల గుర్తింపు, యాప్ వినియోగం పై ఏవైనా సందేహాలు ఉంటే, వెంటనే తమ పరిధిలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించి మరోమా రు శిక్షణ పొందాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో ఆర్డీఓ జ గదీశ్వర్ రావు, డిహెచ్వెచ్ఓ న రేందర్ రాథోడ్, డిడబ్ల్యూఓ మిల్కా, మెప్మా పిడి రాజు, త హసీల్దార్లు, సూపర్ వైజర్లు, వార్డ్ అధి కారులు, బిఎల్ఓలు, ఇతర అధికారులు, తది తరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ భారతదేశం బాలల దే

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ బాలల బాల్యం బడులకు అంకితం కావాలి**

**బాల కార్మికులు, బాల్య వివాహాలు, బిక్షాటన, పిల్లల అక్రమ రవాణా నిర్మూలనకు సమిష్టి కృషి**

**కపర్ల గ్రామంలో నిర్వహించిన బాల పంచాయత్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ**

**సమస్యలను తెలియజేస్తున్న చిన్నారులు**





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 6 (ప్రజా జ్యోతి)** శనివారం ఉదయం తాంసి మండలంలోని కపర్ల గ్రామం లో నిర్వహించిన బాల పంచాయత్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల కార్మికులు, వ్యభిచార గృహాలు, బిక్షాటన, బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవా ణా వంటి సామాజిక సమ స్యలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. బాల పంచాయత్ ద్వారా పిల్లల స మస్యలను నేరుగా తెలుసుకు నే అవకాశం లభిస్తుందని తెలి పారు. పిల్లలను చదువుకు ద గ్గర చేయడం, విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాల ని, పాఠశాలల్లో వేధింపులు, వివక్షకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాల బాలికల ను సమానంగా చూడాలని, బాలికల పట్ల వివక్ష చూపకూడదని తెలిపారు. గ్రామాల్లో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలను ఏర్పాటు చేసి బాలల సంక్షేమం, భద్రతపై నిరంతర సమీక్ష నిర్వ హించాలని తెలిపారు. ఇళ్లలో, పాఠశాలల్లో చైల్డ్ ఫ్రెండ్లీ విధానాలను అమలు చేయాలని, సమస్యలను నిర్భయంగా తెలియజేసిన విద్యార్థు లను అభినందించారు. సమస్యల పరిష్కారంతో పాటు భవిష్యత్తులో సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రాజేశ్వర్ మాట్లాడుతూ, బాల బాలికలకు సమాన విద్యా అవకాశాలు కల్పించాలని తెలిపారు. గ్రామాల్లో బాల్య వివాహాల నివారణకు ప్రత్యేక తీర్మానాలు చేపట్టాలని, తల్లిదండ్రులు గంజాయి, గుట్కా వంటి చెడు అలవాట్ల కు దూరంగా ఉండేలా కుటుంబ సభ్యులను పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలు, సంక్షేమ పథకాలను సద్వి నియోగం చేసుకుని భవిష్య త్తును ఉజ్వలంగా తీర్చిదిద్దు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు బాల్య వివాహాలు, సోషల్ మీ డియా వినియోగంపై అప్రమ త్తత, చెడు అలవాట్లు, ఉపాధి అవకాశాలు, చదువు పట్ల ఆసక్తి, తల్లి దండ్రుల మధ్య సమస్యలు పిల్లలపై చూపు తున్న ప్రభావం, క్రీడల ప్రాధా న్యత, గ్రామంలో మరుగుదొడ్ల సమస్యలు తదితర అంశా లను అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో అదన పు ఎస్పీ పి. మౌనిక ఐ పీఎస్, అదనపు కలెక్టర్ రాజే శ్వర్, డీఈవో మాధవి, ఆది లాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, డిసిపిఓ రాజేంద్ర ప్రసా ద్, ష్యూర్ ఎన్జీవో కోఆర్డినేటర్ వినోద్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సీసీఎస్ సీఐ చంద్రశేఖర్, ఉమెన్ సేఫ్టీ వింగ్ సీఐ దాసు, కపర్ల సర్పంచ్ అరుణ్, ఆదిలాబాద్ రూర ల్ సీఐ రహీం పాషా, తాంసి ఎస్ఐ ఎస్. జీవన్ రెడ్డి, గ్రామ పెద్దలు, అధికారులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పుప్పాలగూడలో 198 ఎకరాల ప్రభుత్వ భూమికి కంచె

**హైదరాబాద్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైడ్రా ఒక భారీ ఆపరేషన్‌కు శ్రీకారం చుట్టింది. దశాబ్దాలుగా వివాదాల్లో నలుగుతూ, కబ్జాదారుల కబంధ హస్తాల్లో చిక్కుకునే ప్రమాదంలో ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని రక్షించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ–ఖాజాగూడ సరిహద్దుల్లో ఉన్న 198 ఎకరాల ప్రభుత్వ భూమిని శుక్రవారం హైడ్రా తన ఆధీనంలోకి తీసుకుంది. సుమారు రూ.30,000 కోట్ల విలువ చేసే ఈ భూమిలో 250 కోట్ల సంవత్సరాల నాటి అరుదైన చారిత్రక రాతి గుట్టలు కూడా ఉండటం విశేషం. ఈ ఆపరేషన్‌తో అమూల్యమైన ప్రకృతి, చారిత్రక సంపదకు హైడ్రా రక్షణ కవచం ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం హెచ్ఎండీఏకు కేటాయించిన ఈ భూమిలో అద్భుతమైన రాతి శిలలు, గుహలు, పచ్చని చెట్లు ఉన్నాయి. ఈ చారిత్రక సంపదను కాపాడాలంటూ 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు దశాబ్దాలుగా న్యాయపోరాటం చేస్తున్నారు. వారి పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, 2019లోనే ఈ రాతి గుట్టలతో పాటు ప్రభుత్వ భూమిని సంరక్షించాలని మున్సిపల్, రెవెన్యూ శాఖలను ఆదేశించింది. అయితే, హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడంలో జాప్యం జరగడంతో భూమి కబ్జాకు గురయ్యే ప్రమాదం ఏర్పడింది. దీంతో 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో పర్యటించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి సంయుక్తంగా సర్వే నిర్వహించి, భూమిని ప్రభుత్వ ఆస్తిగా నిర్ధారించుకున్నారు. అనంతరం శుక్రవారం పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం.. సర్వే నంబర్ 452/1లో 174 ఎకరాలు, 454/1లో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఓవర్‌ల్యాప్ సమస్యల కారణంగా 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా గుర్తించి, మిగిలిన భూమిలో దేవాలయాలకు 5 ఎకరాలు, దర్గాకు 5 ఎకరాలు కేటాయించగా, నికరంగా 200 ఎకరాల హెచ్ఎండీఏ భూమిని హైడ్రా కాపాడింది. ఈ ఆపరేషన్‌పై 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. సహజ సిద్ధమైన వ్యూ పాయింట్లు, చారిత్రక గుట్టలను కాపాడి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసినందుకు హైడ్రాను అభినందించారు. స్థానిక ప్రజలు, పర్యావరణ ప్రేమికులు సైతం ప్రభుత్వ చొరవను కొనియాడారు. ఇదే సమయంలో, ఈ గుట్టలను ఆనుకుని ఉన్న భగీరథమ్మ చెరువును కూడా హైడ్రా పునరుద్ధరిస్తోంది. ఒకవైపు ఎత్తైన కొండలు, మరోవైపు జలకళతో నిండిన చెరువుతో ఈ ప్రాంతం భవిష్యత్తులో ఒక అద్భుతమైన పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## కస్టడీలో ఉన్న కారును దొంగలించిన వ్యక్తి రిమాండ్

**నార్నూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**

**నార్నూర్ ఎస్సై శ్రీ సాయి**




**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 6 (ప్రజా జ్యోతి)** కస్టడీలో ఉన్న కారును దొంగలించిన వ్యక్తి ధరావత్ ప్రవీణ్ నాయక్ (38) మం గ్యా, మల్లంగి, నార్నూర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు నార్నూర్ ఎస్ఐ శ్రీ సాయి తెలిపారు. గత సంవత్సరం గ్రామపం చాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘించి నందుకు గాను అక్రమంగా మద్యం తరలి స్తున్న సందర్భంలో ధరావత్ ప్రవీణ్ నాయక్ అనే వ్యక్తి కారులో మద్యం బాటిల్లో లభించగా కారును, మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో కారు నార్నూర్ పోలీస్ స్టే షన్ కస్టడీలో ఉండగా, కారును అర్ధరాత్రి సమయంలో దొంగలించిన కారణంగా అతనిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో శుక్రవారం నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించ డం జరిగిందని నార్నూర్ ఎస్సై ఎస్ శ్రీసాయి తెలిపారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వాహనాలను ఎలాంటి అధికారం లేకుండా, ఎలాంటి ఉత్తర్వులు లేకుండా తీసుకెళ్లిన ట్లయితే అలాంటి వ్యక్తు లపై చట్టప్రకారం చర్యలు తీసుకో బడతాయని హెచ్చరించారు.

## పెద్ద హనుమాన్ టెంపుల్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**దిలావర్ పూర్ , జూన్ 6 ,( ప్రజాజ్యోతి ).** దిలావర్పూర్ గ్రామం లో పెద్ద హనుమాన్ టెంపుల్ ఆధ్వర్యంలో ఇండియన్ ఆర్మీలో అగ్నివీరులుగా ఎంపికైన యువకులను ఘనంగా సన్మానిస్తున్నారు అగ్నివీర్ పథకం ద్వారా ఉద్యోగాలు సాధించి, దేశ సేవకు అంకితమవుతున్న స్థానిక యువకులను గ్రామాల్లో ఆత్మీయంగా సత్కరిస్తూ, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి హనుమాన్ చాలీసా కార్యక్రమం నిర్వహిస్తున్నారు వీరు చిన్నపిల్లలు అయినా కూడా ఎండనక వాననక ప్రతి శనివారం హనుమాన్ టెంపుల్ కు వచ్చి హనుమాన్ చాలీసా ను చదువుతారు దీంతోపాటు దిలావర్పూర్ పక్క గ్రామాలు కూడా పాల్గొని జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ నినాదాలు చేస్తుంటారు.

## టీజీపీఎస్సీ నుంచి మరో ఉద్యోగ ప్రకటన

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) వరుసగా శుభవార్తలు అందిస్తోంది. కమిషన్ పునర్వ్యవస్థీకరణ తర్వాత నియామక ప్రక్రియలో స్పష్టమైన వేగం కనబరుస్తూ, కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే రెండో కీలక ఉద్యోగ ప్రకటనను జారీ చేసింది. రాష్ట్ర విద్యాశాఖలో పరిపాలన, పర్యవేక్షణను బలోపేతం చేసే లక్ష్యంతో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ (డీవైఈవో), గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్–1 పోస్టుల భర్తీకి అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24 గెజిటెడ్ స్థాయి పోస్టులను భర్తీ చేయనున్నట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది.